Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

P.V.Narayana
☎ : (S) 0891-2515158
74519 19119
NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com
THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 14 విశాఖపట్నం, 15 అక్టోబరు 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## కెనడా దుందుడుకు చర్యపై భారత్ తీవ్ర నిరసన



ట్రూడో సర్కారు ఓటు బ్యాంక్ రాజకీయాలతో భారత్-కెనడా సంబంధాలు మరింత దిగజారాయి. ఇటీవల భారత హైకమిషనర్ సహా పలువురు దౌత్యవేత్తలను దర్యాప్తులో భాగంగా 'పర్సన్ ఆఫ్ ఇంట్రెస్ట్'లుగా (అనుమానితులుగా) పేర్కొంటూ కెనడా నుంచి మన విదేశాంగ శాఖకు సమాచారం అందింది. ఈ ఆరోపణలపై న్యూఢిల్లీ తీవ్రంగా స్పందించింది. ఇవి పూర్తి అసంబద్ధమైనవని పేర్కొంది. ఓటు బ్యాంక్ రాజకీయాలతో నడిచే ట్రూడో సర్కారు అజెండాకు అనుకూలంగా ఉన్నాయని మండిపడింది. కెనడా చర్యతో.. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ పేరును అనుమానితుల జాబితాలో చేర్చినట్లైంది.

2023లో ఆ దేశ ప్రధాని ట్రూడో ఆరోపణలు చేసిన నాటి నుంచి వాటికి సంబంధించి ఎటువంటి ఆధారాలను భారత్‌తో పంచుకోలేదని విదేశాంగశాఖ వెల్లడించింది. ఇప్పటికే తాము పలు మార్లు ఆ దేశ సర్కారును అభ్యర్థించామని వెల్లడించింది. రాజకీయ లబ్ధికోసమే తాజాగా ఎటువంటి ఆధారాలు లేకుండా భారత్‌పై విమర్శలు చేస్తున్నట్లుందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఆ దేశ ప్రధాని ట్రూడో 2018 నుంచే భారత్‌తో ఘర్షణాత్మక వైఖరిని అవలంభిస్తున్నట్లు ఆధారాలున్నాయ విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. భారత్‌లో వేర్పాటువాదాన్ని ఎగదోసే వారిని ఆయన మంత్రి వర్గంలో చేర్చుకొనడాన్ని గుర్తుచేసింది. దీనికి తోడు 2020లో భారత రాజకీయాల్లో ట్రూడో నేరుగా జోక్యం చేసుకొనే యత్నం చేశారంది. భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మకు 36 ఏళ్ల దౌత్య అనుభవం ఉందని విదేశాంగశాఖ వెల్లడించింది.

ఆసియాన్ సమావేశాల సందర్భంగా లావోస్‌లో భారత ప్రధాని మోదీ, కెనడా ప్రధాని ట్రూడో భేటీ అయినట్టు సమాచారం. అయితే ఇరువురి మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని భారత్ స్పష్టంచేసింది. కేవలం వారిద్దరూ ఎదురుపడ్డారని భారత్ అధికారులు తెలిపారు. అక్కడ భారత వ్యతిరేక కార్యకలాపాలపై కెనడా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేవరకు, పరిస్థితి సాధారణస్థితికి చేరుకోవడం కష్టం" అని అప్పట్లోనే విదేశాంగశాఖ వర్గాలు పేర్కొన్నాయి.

## ఏపీలో వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి సీఎం



అమరావతి: రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలుంటాయని వాతావరణ శాఖ తెలిపిందని సీఎం చంద్రబాబు చెప్పారు. చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాలపై కలెక్టర్లు, మంత్రులు, అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అధికారులు, ప్రభుత్వ విభాగాల సన్నద్ధతపై సమీక్షించారు. వర్షాలపై ప్రజల మొబైల్ ఫోన్లకు మెసేజ్‌లు పంపి అలర్ట్ చేయాలన్నారు. చెరువు కట్టలు, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టిపెట్టాలని చెప్పారు. వాగులు, కాలువల వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు పెట్టాలని ఆదేశించారు. అప్రమత్తతతో ప్రాణ, ఆస్తినష్టం లేకుండా చేయాలని చెప్పారు. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసి ప్రజల వినతులపై వేగంగా స్పందించాలని చంద్రబాబు తెలిపారు.

ప్రకాశం, నెల్లూరు, ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, వైఎస్సార్, అనంతపురం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు సీఎంకు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచామని చెప్పారు.

## 16న జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 16వ తేదీన జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో పి. నారాయణమూర్తి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జడ్పీ ఛైర్పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన ఆమె ఛాంబర్ సమీపంలోని ఏసీ హాలులో, జడ్పీ సమావేశ మందిరంలో ఒకటి నుంచి ఏడు వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు వేర్వేరుగా ఉదయం 10.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని, సంబంధిత ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. 2, 5వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 10.00 గంటలకు, 4, 3వ స్థాయీ సంఘ సమావేశాలు 11.00 గంటలకు, 1, 6, 7వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 12.00 గంటలకు జరుగుతాయని వివరించారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సమావేశాలకు హాజరుకావాలని ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## బలమైన నాయకత్వంతో ఏపీకి మంచి రోజులు: డిప్యూటీ సీఎం పవన్



కంకిపాడు: ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పల్లె పండగ' వారోత్సవాలను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రారంభించారు. కృష్ణా జిల్లా కంకిపాడులో దీనికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పవన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.95.15 లక్షలతో రోడ్లు, మినీ గోకులాలు, పునాదిపాడులో రూ.52 లక్షలతో 2 అంతర్గత రహదారులు, రూ.54 లక్షలతో సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు.

"మా ఆకాంక్ష అంతా ఒక్కటే. రాష్ట్రంలోని ప్రజలంతా బాగుండాలి. యువతకు ఉపాధి అవకాశాలు రావాలి.. పల్లెల్లో వెలుగులు నిండాలి. ఇవన్నీ జరగాలంటే వైకాపా ప్రభుత్వం దిగిపోవాలని గట్టిగా కృషి చేశాం. బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయి. సంకల్పంతో

(మిగతా 2లో)

## బ్రహ్మ కుమారీస్ సంస్థ సేవలు అమోఘం : ఎంపీ శ్రీ భరత్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బ్రహ్మకుమారి సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని విశాఖ పట్నం పార్లమెంట్ సభ్యుడు ఎం.శ్రీ భరత్ ప్రశంసించారు. విశాఖ డాబా గార్డెన్స్ వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో బ్రహ్మ కుమారీస్ విశాఖ పట్నం మీడియా వింగ్ సర్వీస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. పలు అంశాలు మీద అక్కడ జరిగిన షషణ్ము మీడియా మిత్రులకు ఉపయోగ పడతాయి అన్నారు. జర్నలిస్టుల యాత్ర విజయ వంతం అయ్యింది అని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రహ్మ కుమారీస్ కేంద్రాలు ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లుతున్నాయి అని ప్రశంసించారు. మానవులు ఆధ్యాత్మికం గా ఎలా వుండాలి నేర్పారు అన్నారు. మీడియా సమాజంలో బాధ్యతాయుత వార్తలు రాయాలి అని కోరారు. మీడియా మిత్రులు బ్రహ్మ కుమారీస్ సంస్థ బోధనలు పాటించాలి అని కోరారు. కేంద్రం కూడా యోగను ప్రోత్సహిస్తుంది అన్నారు. నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చీ మాట్లాడుతూ, మీడియా సదస్సు విజయవంతంగా పూర్తి చేసిన

(మిగతా 2లో)

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే వినతులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, రీ ఓపెన్ కాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలు అందించే వినతులను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని, తదుపరి నాణ్యమైన రీతిలో పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయి పర్యటన చేసి సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారు సంతృప్తి చెందేలా చర్యలు చేపట్టాలని హితవు పలికారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఆయన అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. గత వారం అందిన ఫిర్యాదుల పరిష్కారం, తాజా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా

(మిగతా 2లో)


## హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా 'అపోలో చెస్ట్ పెయిన్ క్లినిక్' ప్రారంభం





విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): యువతలో పెరుగు తున్న ఆకస్మిక గుండె మరణాలను ఎదుర్కొనేందుకు అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో గల హెల్త్ సిటీలో ఏర్పాటు చేసిన 'అపోలో చెస్ట్ పెయిన్ క్లినిక్'ను హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్ట సమయాలలో రోగులకు సహాయం చేసే వైద్యుల సేవలు ప్రశంసనీయం అన్నారు. గుండె జబ్బులు వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు.. మనకు మొదట గుర్తుకు వచ్చే పేరు 'అపోలో' అన్నారు. రోగులకు సులభంగా స్నేహ పూర్వకంగా వైద్యం అందించడంలో తన కర్తవ్యాన్ని కొనసాగిస్తూ.. ఇప్పుడు ఛెస్ట్ పెయిన్ క్లినిక్ ప్రారంభించిందని తెలిపారు. ఛాతి నొప్పితో బాధపడే ఎవరికైనా ఇది తక్షణ సహాయం అందిస్తుందన్నారు. ఆ నొప్పి గుండెకు సంబంధించినదైతే తక్షణమే చికిత్స అందుతుందన్నారు. ఆ నొప్పి గుండెకు సంబంధించినది కాకపోతే, అపోలో ఆసుపత్రులు ఎలాంటి చార్జీలు వసూలు చేయవన్నారు. గుండె నొప్పి, ఇతర కారణాల వల్ల కలిగే నొప్పి మధ్య తేడాను తెలుసుకోవడం కష్టమేనన్నారు. ఒకప్పుడు గుండె సమస్యలు వృద్ధుల సమస్యగా ఉండేవన్నారు. జీవనశైలిలో మార్పులు, కోవిడ్-19 తర్వత యువతలో అధికంగా కనిపిస్తున్నాయని చెప్పారు. ఈ సమస్యను ప్రారంభ దశలో గుర్తించడం, చికిత్స అవసరమన్నారు. అయితే, చాలా మంది హాస్పిటల్ ఖర్చులకు భయపడి వైద్యం తీసుకోవడానికి ఆలస్యం చేస్తున్నారన్నారు. ఇది ప్రాణాంతకం కావచ్చన్నారు. నొప్పిపై సందేహం ఉన్న వారికి ఈ క్లినిక్ తక్షణ వైద్య పరీక్షలు అందించే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ఇది గుండె సమస్యకు తక్షణ చికిత్స అందించడమే కాకుండా, ఆ నొప్పి గుండెకు సంబంధించినది కాకపోతే ఆరోగ్యం పట్ల మనశ్శాంతిని కూడా ఇస్తుందన్నారు. గుండె జబ్బులు విస్తృతంగా పెరుగుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల వారి కోసం అపోలో హాస్పిటల్స్ గుండె ఆరోగ్యంపై వీడియోలు, ఇతర సమాచారాన్ని రూపొందించాలని కోరారు. గుండె జబ్బు లక్షణాలు, నివారణ చిట్కాలు, వ్యాయామాలు, జీవనశైలిలో మార్పులపై అవగాహన పెంచాలన్నారు. ఇది సమాజంలో అధిక మంది తమ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ రీజినల్ సీఈవో వై సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చాతి నొప్పి క్లినిక్ సేవలు అపోలో హాస్పిటల్ రామనగర్, హెల్త్ సిటీలో గల అపోలో హాస్పిటల్లో అందుబాటులో కలవన్నారు. చాతి నొప్పి లక్షణాలు కనిపిస్తే సమీప క్లినిక్‌ను సంప్రదించవచ్చన్నారు.. ఈ ప్రత్యేకమైన క్లినిక్‌లు ఛాతీ నొప్పికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేశామన్నారు. గుండెపోటు లక్షణాలు ఎదుర్కొంటున్న రోగులకు నిత్యం అందుబాటులో ఉంటుందన్నారు. రోగులకు తగిన సంరక్షణ అందిస్తారన్నారు. త్వరగా వైద్య సహాయం అందుతుందన్నారు. ఎటువంటి ఖర్చు లేకుండా నిపుణుల నుంచి భరోసా పొందుతారన్నారు. విజిట్ సమయంలో ఆర్థిక భారం ఉంటుందనే భయం లేకుండా గుండె సంరక్షణను అందరికీ

(మిగతా 2లో)



# ఏపీలో అల్పపీడన ప్రకోపం..




ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది రాగల 48 గంటల్లో బలపడి పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, దక్షిణకోస్తా తీరాల వైపు కదులే అవకాశం ఉంది. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదు. సోమవారం కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మంగళవారం కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధ, గురు వారాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. భారీవర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు, కల్వర్టులు, మ్యాన్ హోల్స్‌కు దూరంగా ఉండాలి. ఒరిగిన విద్యుత్ స్థంబాలు, తీగలు, చెట్లు, హోర్డింగ్స్ కింద ఉండరాదు. పాత భవనాలు వదిలి సురక్షిత భవనాల్లోకి వెళ్ళాలి. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉంది. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్లు క్రింద, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదు.

అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తాలోని కొన్ని జిల్లాలో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో నెల్లూరు, ప్రకాశం జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. కృష్ణా, గుంటూరు జిల్లాలో భారీ వర్షాలు పడతాయని విశాఖ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

దక్షిణ కోస్తాలో 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం . నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, చిత్తూర్, కడప జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు అధికారులు. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు.

# 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల:** తిరుమలకు వాతావరణశాఖ భారీ వర్ష హెచ్చరిక నేపథ్యంలో ఈనెల 16న బుధవారం శ్రీవారి ఆలయంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఇందుకు సంబంధించి 15వ తేది మంగళవారం తిరుమలలో సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించాలని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## పంచాంగం

మంగళవారం 15 -10-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం,శరదృతువు
ఆశ్వయుజ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. త్రయోదశి రా. 10.09 |
| నక్షత్రం | : పూర్వాభాద్ర రా. 08.58 |
| వర్జ్యం | : తె. 05.53 ల 07.23 |

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 58ఫిర్యాదులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతీ సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 58 ఫిర్యాదులు రావడం జరిగింది.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన నగర పోలీసు కమీషనర్.

అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ & అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డా.శంఖబ్రత భాగ్చి, ఐ.పీ.ఎస్., ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ రోజు నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమక్షంలోనగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు.

సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 58 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసి నారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యా దులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాలు కేటాయింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో మద్యం దుకాణాలు కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. సోమవారం అనకాపల్లి లో గల సత్యలక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలో 136 ప్రభుత్వ మద్యం దుకాణాలకుగాను వచ్చిన 3291 దరఖాస్తుదారుల సమక్షంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ పర్యవేక్షణలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి.సుధాకర్ మరియు సిబ్బంది లాటరీ ప్రక్రియ చేపట్టారు. దుకాణాల వారీగా లాటరీ నిర్వహించి, ఎంపికైన ధరఖాస్తుదారులకు దుకాణాలు కేటాయించారు.

లాటరీ ప్రక్రియ ఈ రోజు ఉదయం 8 గంటలకు మొదలు పెట్టి మధ్యాహ్నం 12 గంటల 30 నిమషాలు వరకు కొనసాగినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వి.సుధాకర్ తెలిపారు. అనకాపల్లి జిల్లాలో గల 08 ఎక్సైజ్ స్టేషనుల పరిధిలో గొలుగుండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్కువగాను, సబ్బవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో తక్కువగా ధరఖాస్తులు వచ్చాయన్నారు. 16-10-24 తేది నుంచి 136 ప్రభుత్వం మద్యం దుకాణాలు ఈ రోజు లాటరి లో వచ్చిన విజేతలు ద్వారా నడుస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ అయిషా, ఎ.ఇ.ఎస్. టి. రాజశేఖర్, జిల్లాలో గల ఎక్సైజ్ సి.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు .

# కాదంబరీ జత్వానీ కేసు సిఐడి కి

తీవ్ర సంచలనం సృష్టించిన బాలీవుడ్ నటి కాదంబరీ జత్వాని కేసులో ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను సీఐడీకి అప్పగించింది. ఈ మేరకు డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు ఈ కేసును విజయవాడ పోలీసులు దర్యాప్తు చేశారు. జత్వానిపై అక్రమంగా కేసు నమోదు, అరెస్టు వ్యవహారంలో పలువురు సీనియర్ పోలీస్ ఉన్నతాధికారుల ప్రమేయం బయటపడడంతో దీని వెనుక సూత్రధారులను కనిపెట్టేందుకు లోతైన దర్యాప్తు అవసరమని ప్రభుత్వం భావించింది.

దీంతో ఈ కేసులకు సంబంధించి అన్ని రికార్డులను సీఐడీకి అప్పగించాలంటూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే జత్వాని ఫిర్యాదు మేరకు నాటి పోలీస్ ఉన్నతాధికారులపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ లు సీతారామాంజనేయులు, కాంతి రాణా, విశాల్ గున్నీ, ఏసీపీ హనుమంతరావు, సీఐ సత్యనారాయణలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. జత్వాని కేసులో ఇప్పటికే వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ ను పోలీసులు అరెస్టు చేశారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## బలమైన నాయకత్వంతో ఏపీకి మంచి రోజులు: డిప్యూటీ సీఎం పవన్

ముందుకెళ్లాం.. అనుకున్న విజయాన్ని సాధించాం. రాష్ట్ర శ్రేయస్సు కోసం బలంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధ్యమవుతుంది. ఒకేరోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాం. దేశంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. ఇప్పటికే పంచాయతీ తీర్మానాలు చేసిన పనులకు పరిపాలన, సాంకేతిక ఆమోదం ఇచ్చాం. రూ.4,500 కోట్ల నిధులు విడుదల చేస్తున్నాం. పంచాయతీల్లో పనులపై డిస్‌ప్లే బోర్డులు ఉండాలి. దాపరికం లేకుండా అన్ని వివరాలు అందులో కనిపించాలి. మేం ఎంత పారదర్శకంగా ఉన్నా.. వ్యవస్థలో వ్యక్తులు కూడా బలంగా ఉండాలి"అని పవన్ అన్నారు.

నాలుగోదఫా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాకు స్ఫూర్తి. ఆయన అపారమైన అనుభవం రాష్ట్రానికి బలం. నాయకుడి కష్టం, అనుభవం రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగించుకోకపోతే తప్పు చేసినవాళ్లం అవుతాం. అందుకే ఆరోజు కలిసి వెళ్లాలనే నిర్ణయం తీసుకున్నా. అప్పుడు తీసుకున్న నిర్ణయం సరైనదేనని అనిపిస్తోంది. తెదేపా, భాజపా, జనసేన బలంగా నిలబడటం వల్లే ఇది సాధ్యమైంది. ప్రధాని మోదీ ఆశీస్సులు, భాజపా నేతల బలం కూటమి ప్రభుత్వానికి మేలు చేకూర్చుతాయి. క్యాబినెట్ సహా అధికారులతో జరిగే సమావేశాల్లో చూస్తుంటా. వివిధ అంశాలపై చంద్రబాబు చాలా బలంగా మాట్లాడుతుంటారు. శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండలనేదానిపై దిశానిర్దేశం చేస్తుంటారు. కొన్ని అభివృద్ధి పనులు చేసేటప్పుడు పంచాయతీరాజ్ శాఖ చాలా శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. కాకినాడలో ఓ ఐఎఫ్ఎస్ అధికారి మా పేరు చెప్పి డబ్బులు అడుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే సస్పెండ్ చేయాలని ఆదేశించాను. ఈ ప్రభుత్వంలో అలాంటి వ్యక్తుల ప్రమేయం ఉండొద్దని స్పష్టంగా చెప్పాను. లంచాల ప్రభుత్వం కాదిది.. నిలబడే ప్రభుత్వం" అని ఆయన వ్యాఖ్యానించారు.

గుడివాడ నియోజకవర్గంలో 43 గ్రామాల్లో నీటి సమస్యను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తన దృష్టికి తీసుకొచ్చారని పవన్ తెలిపారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు బూతులు, శాపనార్థాలు తప్ప ఈ నీటి సమస్య గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు. వెంటనే గ్రామీణ నీటి సరఫరా అధికారులు ప్రతీ గ్రామానికి బృందాలను పంపి నీటి నాణ్యత పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సంవత్సరానికి రూ.10 వేల కోట్లు ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రానికి నిధులు వస్తాయని, దీనిద్వారా నైపుణ్యం లేని వ్యక్తులకు ఉపాధి అందించే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పని చేయడానికి సిద్ధంగా ఉన్నవారికి 15 రోజుల్లో పని కల్పించడం ప్రభుత్వం బాధ్యత అన్నారు. 15 రోజుల్లోగా పని కల్పించకపోతే నిరుద్యోగ భృతిని అందించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనన్నారు. దానికి అనుగుణంగా ప్రతీఒక్కరికీ ఉపాధి కల్పించేలా పని చేస్తున్నట్లు తెలిపారు.

## బ్రహ్మ కుమారీస్ సంస్థ సేవలు అమోఘం : ఎంపీ శ్రీ భరత్

పాత్రికేయులకు అభినందనలు తెలిపారు. బ్రహ్మ కుమారి సంస్థ బోధనలు పాటించాలి అని కోరారు. మీడియాలో నెగెటివ్ వార్తలు రాసే ముందు సంభందిత అధికారి వివరణ తీసుకోవాల్సి ఉంటుంది అన్నారు. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం మంచిదే, రెండు వర్గాల వివరణ తీసుకోవాలి అని కోరారు. సంచలనం కోసం నెగెటివ్ వార్తలు కూడా రాస్తున్నారు. నిజాన్ని నిర్భయంగా స్వేచ్ఛగా రాయాలి అని కోరారు. మంచి సేవలు కూడా మీడియాలో రాయాలి అని సూచించారు. పోలీసు, మీడియా పరస్పర సహకారంతో ముందుకు సాగుదాం అన్నారు. విశాఖ మరింత సురక్షిత నగరంగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్నాం అన్నారు. కలియుగంలో ఎలా జీవించాలి అంటే బ్రహ్మ కుమారి సంస్థ బోధనలు పాటించాలి అన్నారు. ఈ సందర్భంగా వారు మీడియా సదస్సులో పాల్గొన్న జర్నలిస్టులకు సర్టిఫికెట్ లు ప్రదానం చేశారు.

అనంతరం నిర్వాహకులు అతిథులు ఎం పి, సిపి లను శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అలాగే, రాజస్థాన్ లో గల మౌంట్ అబూలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ముఖ్య కేంద్రంలో జాతీయ మీడియా సదస్సు జరిగిందని బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ నెల 26 నుండి 30 వరకు జరిగిన జాతీయ మీడియా సదస్సులో దేశం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత, మెడిటేషన్ వంటి అంశాలు మీద అవగాహన కల్పించాము అని తెలిపారు. విశాఖలో గల 32 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్, వెబ్ చానల్స్ మీడియా ప్రతినిధులను తీసుకు వెళ్లా మన్నారు. మానసిక, శారీరక దృఢత్వం కోసం సదస్సులో పలు సూచనలు, సలహాలు ఇచ్చారన్నారు. ఈ సదస్సులో రాజయోగ ధ్యానం, తదితర క్లాసులు జరిగాయన్నారు. సెప్టెంబర్ 27 న ఆరోగ్యకర - సంతోష కర సమాజం ఆధ్యాత్మిక సాధికారత - మీడియా పాత్ర అంశం మీద జాతీయ సదస్సు జరిగిందని పేర్కొన్నారు. ఈ నెల 28 న పాజిటివ్, నెగెటివ్ డ్యిమెన్షన్ ఆఫ్ సోషల్ మీడియా అంశం మీద ప్లీనరీ సెషన్ జరిగిందన్నారు. న్యాయమూర్తులు, మీడియా ప్రతినిధులకు పలు అంశాలు మీద సేషన్లు , వర్క్ షాపులు జరిగాయని తెలిపారు ఆధ్యాత్మిక ఉన్నతితో పాటు, క్రమశిక్షణ తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. జర్నలిస్టులకు సెప్టెంబర్ 29 న అక్కడ పలు ప్రాంతాలకు సైట్ సీయింగ్ కూడా నిర్వహించామన్నారు. ప్రపంచ వింతల్లో ఒకటయిన బిల్వాడి దేవాలయం సందర్శనం జరిగింది అన్నారు. సదస్సులో పాల్గొన్న జర్నలిస్టులకు సర్టిఫికెట్ లు అందజేశాం అన్నారు. బ్రహ్మ చేత తపస్సు చేయించిన రాజస్థాన్ మౌంట్ అబూ పరమ శివుని ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందన్నారు. ఆధ్యాత్మిక భావాలు వుండే వారు అందరూ శివుడిని ఆరాధించాలి అని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శక్తి కేంద్రం బ్రహ్మకుమారీ సంస్థ పేరు గాంచిందన్నారు. బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 142 దేశాల్లో30 ఆధ్యాత్మిక ప్రచారం చేస్తున్నారన్నారు. జాతీయ సదస్సులో పలు రిలాక్స్ విధానాలు బోధించారు అన్నారు. మానవులను చరిత్రలో నిలిచిపోయే మానవులుగా తీర్చి దిద్దడం బ్రహ్మ కుమారీ సంస్థ లక్ష్యం అన్నారు. మీడియాలో చెడే ఎక్కువగా వైరల్ అవుతుంది అన్నారు. అంతర్గత క్రమశిక్షణకు మారుపేరు బ్రహ్మ కుమారీ సంస్థ అని తెలిపారు. మానసిక, శారీరక ఆరోగ్యం ఎంతయినా అవసరం అన్నారు.

జర్నలిస్టులు తిరుపతి రావు, సంజయ్ రెడ్డి, జగదీశ్ మాట్లాడుతూ, మౌంట్ అబూ పరమ పవిత్ర పుణ్య క్షేత్రం అన్నారు. జీవన విధానం, యోగా, హిందూ మత ప్రచారం, మీడియా ద్వారా శర వేగంగా వార్తలు ప్రసారం, ఆతిధ్యం, పుణ్య క్షేత్రము ల ద్వారా ప్రచారం అధ్యయనం చేశాం అన్నారు. యాత్ర ఎంతో మధురానుభూతి కలిగించింది అన్నారు.

ఈ సమావేశంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ సభ్యులు మధు, మురళీకృష్ణ, సునీత, నారాయణ, వంశీ జయ లక్ష్మి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జ్యోతిర్మయి చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకుంది.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపండి

మాట్లాడుతూ ప్రజలు సమర్పించే వినతులను సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టాలని, ఒక వేళ ఫిర్యాదు ఒకటి కంటే ఎక్కువ శాఖలకు సంబంధించి ఉంటే సమన్వయంతో వ్యవహరించి నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**వివిధ సమస్యలపై పీజీఆర్ఎస్ కు 120 వినతులు**

సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 120 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 48, జీవీఎంసీకి చెందినవి 29, పోలీసు శాఖకు సంబంధించి 9, ఇతర శాఖలకు సంబంధించి 34 ఉన్నాయి. జిల్లా కలెక్టర్ తో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సీతారామమూర్తి, జీవీఎంసీ ఏడీసీ, ఇతర విభాగాల ఉన్నతాధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెూం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా 'అపోలో చెస్ట్ పెయిన్ క్లినిక్' ప్రారంభం

అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యమన్నారు.

గుండె సంబంధిత నొప్పిని త్వరగా గుర్తించి కార్డియాక్ మరణాలను నివారించడానికి ఈ క్లినిక్‌లను ప్రారంభించామన్నారు. జీవితాలను కాపాడే యుద్ధంలో ప్రతిక్షణం విలువైనదన్నారు. ఈ క్లినిక్‌లలో అర్హత కలిగిన ఎమర్జెన్సీ వైద్యులు (ఈఆర్) పని చేస్తారన్నారు. 24/7 కార్డియాలజిస్టు సేవలు అందుబాటులో కలవన్నారు. అపోలో హాస్పిటల్స్‌లో పూర్తిగా సన్నద్ధమైన ఏసీఎల్ఎస్ అంబు లెన్సులు, శిక్షణ పొందిన వైద్య, పారామెడికల్ సిబ్బంది కలరన్నారు. అత్యవసర రోగుల కోసం పది కిలోమీటర్ల పరిధిలో పికప్ సర్వీసులు ఉచితంగా అందించనున్నామని చెప్పారు.

'అపోలో చెస్ట్ పెయిన్ క్లినిక్' హాస్పిటల్స్ రెండూ రోగులకు అవసరమైన సేవలు అందించేందుకు అత్యాధునిక సాంకేతికత, మౌలిక సదుపాయాలు కలిగి ఉన్నాయన్నారు. నిర్ణీత వ్యవధిలో గుండెపోటు రోగులకు చికిత్స చేసేందుకు 24 గంటలూ నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఛాతీ నొప్పితో బాధపడుతున్న ప్రతి రోగి.. నొప్పి గుండె సంబంధించినదా? ఇతర కారణాల వల్లా? అనేది నిర్ధారించడానికి అత్యవసర బృందం ద్వారా పరీక్షలు చేయబడుతాయని చెప్పారు. రోగి ఈసీజీ, ట్రోప్ %×% చేయించుకుంటారని తెలిపారు. కార్డియాలజిస్ట్ నొప్పికి కారణాన్ని నిర్ధారిస్తారన్నారు. ఆ నొప్పిని గుండెపోటుగా సూచిస్తే.. ప్రామాణిక మార్గదర్శకాలు, ప్రోటోకాల్ ప్రకారం తగిన చికిత్స చేయబడుతుందని చెప్పారు. ఈ చికిత్సలో మెడికల్ మేనేజ్మెంట, ఆంజియో, ప్రైమరీ యాంజియోప్లాస్టీ అవసరాన్ని బట్టి ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ డీకే బారుహ్ మాట్లాడుతూ వైజాగ్‌లో అపోలో హాస్పిటల్ ప్రారంభించినప్పుడు ఈ ప్రాంతంలో కార్డియాక్ కేర్ ఇంకా ప్రారంభ దశలోనే ఉందన్నారు. ఈ విషయంలో మార్గదర్శకులుగా ఉన్నందుకు గర్విస్తున్నామని తెలిపారు. కోస్తా ఆంధ్రాలో మొట్టమొదటి యాంజియోప్లాస్టీ చేశామన్నారు. ఆ తర్వాత ప్రపంచంలోని అత్యుత్తమ ప్రమాణాలతో అధునాతన విధానాలను పరిచయం చేశామని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించాలన్న మా నిబద్ధతను మరింత బలంగా ముందుకు తీసుకు వెళ్తున్నామని చెప్పారు. ఈ క్లినిక్ ద్వారా గుండె జబ్బులు గుర్తింపు, అత్యవసర చికిత్సలో ఆలస్యం వల్ల జరిగే ప్రాణ నష్టాన్ని నివారించాలన్నది మా లక్ష్యమన్నారు. గుండె ఆరోగ్యానికి సంబంధించి సమయం చాలా కీలకం అన్నారు. కొద్ది సేపు ఆలస్యం అయినా అది మృత్యువుకు దారి తీస్తుందన్నారు. ఈ ప్రయత్నం ద్వారా లక్షణాలు ప్రారంభమైన తర్వాత సరైన సంరక్షణ పొందడంలో జరిగే ప్రమాదకర ఆలస్యాన్ని నివారించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. తక్షణ వైద్య పరీక్షలు, చికిత్స అందించడం ద్వారా ప్రాణాలను కాపాడనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ సీనియర్ డాక్టర్ ఎన్కే పాణిగ్రాహి, డాక్టర్ శశాంక చుండూరి, డాక్టర్ చక్రదర్ పెడాడ, డాక్టర్ రవికాంత్ టి. కార్డియోథొరాసిక్ సర్జన్లు డాక్టర్ జేకే త్రివేది, డాక్టర్ ఎల్ విజయ్, డాక్టర్ మెడికల్ సూపరింటెండెంట్ బాలకృష్ణ, సీఓఓ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

**అపోలో హాస్పిటల్స్, విశాఖపట్నం గురించి**

విశాఖపట్నంలో 1999లో స్పెషాలిటీ హార్ట్ కేర్, కిడ్నీ కేర్ హాస్పిటల్ సేవలను అపోలో హాస్పిటల్స్ ప్రారంభించింది. అప్పటి నుంచి ఈ ప్రాంతంలోని ఆరోగ్య సంరక్షణలో ముందుంది. విశాఖపట్నాన్ని భారతదేశ ఆరోగ్య సంరక్షణ మ్యాప్‌లో ఉంచింది. అప్పట్లో ఇది కోస్తా ఆంధ్రలో ఈ రకమైన మొదటి సౌకర్యం. ఈ హాస్పిటల్లో ప్రపంచంలోని అత్యంత అధునాతన సౌకర్యాలు, అనేక వైద్య ప్రత్యేకతలు, సూపర్ స్పెషాలిటీలలో ప్రముఖ కన్సల్టెంట్‌లు ఉన్నారు. డిజిటల్ కార్డియాక్ కాథెటరైజేషన్ ల్యాబ్‌ను కలిగి ఉన్న కోస్తా ఆంధ్రలో మొదటి హాస్పిటల్ ఇది. ఈ ప్రాంతంలో యాంజియోప్లాస్టీ, స్టెంటింగ్, సీఏబీజీ, టోటల్ ఆర్టీరియల్ రివాస్కులరైజేషన్, ఆధునిక స్థిరీకరణ పద్ధతులను ఉపయోగించి బీటింగ్ హార్ట్ సర్జరీ, కాంప్లెక్స్ పుట్టుకతో వచ్చే గుండె శస్త్రచికిత్సలు, మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీలు వంటి అనేక విధానాలు, శస్త్రచికిత్సలకు మార్గదర్శకంగా నిలిచింది.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 15-10-2024


## అన్ని దానముల కన్నా అన్నదానము మిన్న..!

అన్నం పరబ్రహ్మ స్వరూపం. ఏది లోపించినా బ్రతకగలం. కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం. దానాలన్నింటిలోకి. అన్నదానం మిన్న అని చెప్తారు..! ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా, ఎంత ఇచ్చినా కూడా,ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది..!

కాని అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారు ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్నవారిని మనం సంతృప్తిపరచలేకపోవచ్చుకాని అన్నదానం చేస్తే మాత్రం. దానం తీసుకున్నవారిని. పూర్తిగా సంతృప్తిపరచవచ్చు.

అన్నదానాన్ని ఒక యజ్ఞంలా భావించి చేసేవారిని కూడా చూడవచ్చు. అన్నదానం చేయలేకయినా. అన్నం పెట్టే ఇంటినన్నా.చూపించమని, పెద్దలు చెప్తారు ఆకలితో ఉన్నవాడికి పట్టెడంత అన్నం పెడితే. వచ్చే పుణ్యం ఎన్ని యజ్ఞాలు.చేసినా రాదనిపూర్వీకులు చెప్పేవారు.

మనలో చాలా మందికి " అన్నము" అంటే తెలియదు. బియ్యాన్ని ఉడికించి చేసిన పదార్థాన్నే అన్నము అంటారని అనుకుంటూ ఉంటారు. కానీ నిజానికి ప్రతి మనిషికి పంచ కోశములు అని అయిదు కోశములు ఉంటాయి..!

అవి అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశములు..! అన్నమయ కోశము స్థూల శరీరానికి సంబంధించినది..! ఈ అన్నమయ కోశములో ప్రవేశించే అన్నము ప్రాణశక్తిగా మారుతున్నది కనుక అన్నమయ కోశములోనికి వెళ్ళే ఆహారమే అన్నము అని అర్థం. మనము ఏది తిన్నా అది అన్నమే అవుతుంది కేవలం బియ్యం ఉడికించినది మాత్రమే కాదు.

అన్నమే. అన్నకోశములో ప్రవేశించి ప్రాణంగా మారుతున్నందు వలనఅన్నదానం అంటే ప్రాణాన్ని దానం చేయడమే.

అంతే కాదు ఒక ప్రాణం నిలవడానికి కావలసినది అన్నమే. కనుక అన్నదానం చేయడం శ్రేష్ఠం అని శాస్త్రాలు చెప్తున్నాయి. ఏదైనా దానం చేసేప్పుడు విచక్షణ అవసరం కానీ అన్నదానానికి మాత్రం ఈ నియమం లేదు అన్నదానం చేయడం అంటే వాళ్ళ ప్రాణాన్ని నిలపడమే కనుక అత్యంత శ్రేష్ఠం అయినది అన్నదానం.

దీనికి సంబంధించి ఒక కథనాన్ని కూడా చెప్తారు. మహాభారత యుద్ధంలో కర్ణుడు మరణించిన తరువాత స్వర్గానికి వెళ్ళాడు..!

అక్కడ కర్ణునికి అన్ని సౌకర్యాలు లభించాయి. స్వాగత సత్కారాలు లభించాయి..!

ఏది కావాలంటే అది పొందే అవకాశం ఉంది. అన్నీ అందుబాట్లో ఉన్నాయి..!

ఏం లాభం...! కర్ణుడికి ఏదో అసంతృప్తి. ఏదో వెలితి. ఎంత తిన్నా కడుపు నిండినట్టుండడంలేదు. సంతృప్తినేది లేదు. ఎందుకు ఈ విధంగా ఉంటుందో. అతనికర్థం కావడంలేదు..! ఇదే మాట దేవేంద్రుడిని అడిగాడు కర్ణుడు..!

అప్పుడు దేవేంద్రుడు చిరునవ్వుతో, నీవు అనేక దానాలు చేసావని..! అడిగినవాడికి లేదనకుండా ఇచ్చే దానకర్ణుడివని చెప్తారు, మరి ఎప్పుడైనా అన్నదానం చేసావా..?" అనడిగాడు..!

దానికి సమాధానంగా లేదు. నేనెన్నో దానాలు చేశాను. గాని అన్నదానం మాత్రం చేయలేదు అన్నాడు కర్ణుడు..! "పోనీ..! అన్నం పెట్టే ఇల్లయినా చూపించావా..?" అనడిగాడు దేవేంద్రుడు..! కాస్త ఆలోచించిన కర్ణుడు చెప్పాడు- "అవును..!

ఓ బీద బ్రాహ్మణుడు..! నా దగ్గరకు వచ్చి అన్నం పెట్టించమని అడిగాడు..! అపుడు నేను ఏదో ధ్యాసలో ఉండి..! నాకు అవకాశం లేదు గానీ..! అక్కడ ఆ ఇంటికి వెళ్ళు అని ఒక ఇంటిని చూపించాను.అనగా. అయితే నీవుఅన్నదానం చేసిన ఇంటిని చూపించిన వేలును నోట్లో పెట్టుకో". అన్నాడు ఇంద్రుడు..! సరేనని ఆ వేలిని నోట్లో పెట్టుకున్నాడు కర్ణుడు..! ఒక్క గుటక వేసాడు..! క్షణంలోనే అతని కడుపు నిండిపోయింది..!

అంతవరకున్న అసంతృప్తి మటుమాయమైంది..! ఎనలేని తృప్తి కలిగింది..! ఈ కథనం ద్వారా అన్నదానం యొక్క మహత్యం..! దాని ప్రాశస్త్యం తెలుస్తోంది..!

నిత్య జీవితంలో మనం ఎదుర్కొనే అనేక ఇబ్బందులనుండి..! ఇక్కట్ల నుండి బయటపడడానికి చక్కటి పరిష్కారంగా పనిచేస్తుంది అన్నదానం అని చెప్తారు పండితులు..!

అన్నదానం వలన ఎన్ని సమస్యలున్నా పరిష్కారమవుతాయని చెప్తారు..! ఓ వ్యక్తి ఉపవాసం ఉండి పరమేశ్వరునికి పెట్టే నైవేద్యాన్ని..! పరమేశ్వరుడు తాను మాత్రమే స్వీకరించకుండా..! తాను సృష్టించిన 84 లక్షల జీవరాశులకు పంచిపెడతాడని పురాణాలు చెప్తున్నాయి..!

అన్నదానం చేసేటప్పుడు దైవభక్తులకు తాంబూలంతో పాటు దక్షిణ ఉంచి..! దానం ఇస్తే..! అద్భుతమైన ఫలితాలు పొందవచ్చని ప్రతీతి..! కొందరు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతుంటారు..! ఎంత ప్రయత్నించినా సరైన రాబడి లేకపోవడం..! దానికితోడు విపరీతమైన ఖర్చులతో సతమతమవడం జరుగుతుంది..! అలాంటివారు అన్నంతో లడ్డు పెట్టి, తాంబూల సహితంగా దానం ఇస్తే..! అధిక ఆదాయం పొందడంతో పాటు శ్రీమంతులయే అవకాశం ఉందని..! శాస్త్రాలు చెప్తున్నాయి..! ఇక అనారోగ్యంతో బాధపడుతున్నవారు..! దీర్ఘ రోగాలతో సతమతమవుతున్నవారు అన్ని రోగాలు తొలగి..! సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారు..! బెల్లం అన్నం దానం చేస్తే..! శ్రీమంతులవుతారు..! భోజనం చేసేముందు మొదటి ముద్దను పరమేశ్వరార్పణం చేసి..! దానిని కాకులకో..! ఇతర పక్షులతో ప్రాణులకో పెడతారు..! ఇలా చేయడంవలన భగవంతునికి సమర్పించినట్లు అవుతుంది..! ఇక అన్నం తినేముందు కొద్దిగా అన్నాన్ని కాకులకు వేయడం వలన..! శని దోషాలనుంచి బయటపడవచ్చని కూడా చెప్తారు..! ఆకలి అన్నవారికి అన్నం పెట్టడం..! దాహం అన్నవారికి నీళ్ళివ్వడం..! ప్రతి మనిషి చేయాల్సిన కనీస ధర్మం..! అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పది. వేయి ఏనుగులు, కోటి ఆవులు, లెక్కకు మిక్కిలి బంగారం, వెండి, భూములు, జీవితం మొత్తం ఓ వంశానికి సేవ చేయడం, కోటి మంది మహిళలకు వివాహం చేసినా అన్నదానానికి సాటిరావు..! 'అన్నం' గురించి నలుగురు మంచి మనుషులు చెప్పిన నాలుగు గొప్ప మాటలు?

1. " నేను వంటింట్లోకి వేరే పనిమీదవెళ్ళినా కూడా , వంట చేస్తున్న మా అమ్మగారు. " పెట్టేస్తా నాన్నా ఒక్క అయిదు నిముషాలు " అనేవారు నొచ్చుకుంటూ- నేను అన్నం కోసం వచ్చాననుకుని ! ఎంతయినా అమ్మ అంటే అన్నం. అన్నం అంటే అమ్మ ! అంతే ! - **జంధ్యాలగారు..!**

2. మంచి భోజనం లేని పెళ్ళికి వెళ్ళటం - సంతాపసభకి వెళ్ళినదానితో సమానం ! - **విశ్వనాథ సత్యనారాయణ.**

3. రాళ్ళు తిని అరిగించుకోగల వయసులో వున్నప్పుడు తినటానికి మరమరాలు కూడా దొరకలేదు ! వజ్రాలూ , వైడూర్యాలూ పోగేసుకున్న ఈ వయసులో మరమరాలు కూడా అరగట్లేదు ! అదే విధి ! - **రేలంగి వెంకట్రామయ్య.**

4. ఆరురోజుల పస్తులవాడి ఆకలి కన్నా, మూడురోజుల పస్తులవాడి ఆకలి మరీ ప్రమాదం ! ఆహారం దొరికినప్పుడు ముందు వాడ్నే తిననివ్వాలి ! - **ముళ్ళపూడి వెంకటరమణ.**

5. ఏటా వందబస్తాల బియ్యం మాకు ఇంటికి వచ్చినా మా తండ్రిగారు " అన్నీ మనవికావు నాయనా " అని బీదసాదలకి చేటలతో పంచేసేవారు. అన్నీ మనవికావు అనటంలో వున్న వేదార్థం నాకు పెద్దయితేనేగానీ అర్థం కాలేదు ! - **ఆత్రేయ.**

6. అమ్మ చేతి అన్నం తింటున్నాను అని చెప్పగలిగినవాడు ధన్యుడు ! - **చాగంటి కోటేశ్వర రావు..!**

7. ఆకలితో వున్న వాని మాటలకు ఆగ్రహించవద్దు ! - **గౌతమ బుద్ధుడు.**

8. ఆత్మీయులతో కలసి తినే భోజనానికి రుచి ఎక్కువ ! చారుకూడా అమృతంలా రుచిస్తుంది ! - **మాతా అమృతానందమయి.**

మీ పిల్లలు ఎంతదూరంలో..! ఎక్కడవున్నా.!

వేళపట్టున..! ఇంత అన్నం..! తినగలుగుతున్నారంటే..! అది వాళ్ళ గొప్పాకాదు..! మీ గొప్పాకాదు..! మీ పూర్వీకుల..!పుణ్యఫలమేనని గుర్తించు..! "అన్ని దానములలో..! అన్నదానము మిన్న..! "

## లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి కమిటి సమావేశం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లా లో ప్రస్తుతం లింగనిష్పత్తి 1000మంది బాలురు, 978 బాలికలుగా ఉందని, లింగ నిష్పత్తి సమానంగా ఉండాలన్నారు. బాలికలను కాపాడుకోవాలని, వారిపై వివక్ష చూపకూడదని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమన్నారు. చట్టం క్రింద గర్భం ధరించడానికి ముందుగాని తర్వాత గాని లింగ ఎంపికను నేరంగా పరిగణించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఏ లేబరేటరీగాని, స్కానింగ్ కేంద్రం గాని గర్భస్థ పిండం లింగాన్ని తెలిపే ఉద్దేశ్యంతో చేయరాదని ఆమె స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయిల జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా ఆడశిశువు అని తెలిసి గర్భస్రావాలు చేయించడం వంటి సమాచారం తెలిస్తే 102, 104 టోల్ ఫ్రీ నంబరుకు లేదా ఆన్లైన్ గ్రీవియన్స్ (pcpndt.ap.gov.in) ద్వారా తెలియజేయవచ్చని చెప్పారు. లింగ నిర్ధారణ పరీక్షలకు ఎవరూ వెళ్లవద్దని ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చూడాలని ఆమె కోరారు. ఆడపిల్ల విలువ అపారమని, మనమంతా కలిసికట్టుగా లింగ వివక్షతకు చరమగీతం పాడుదామని, ఆడపిల్ల రక్షణ బాధ్యత మనదే అని అన్నారు. ఎఎన్ఎమ్, ఆశాలు గృహ సందర్శనాలు, తదితర విధాలుగా ఆడపిల్లల సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. నూతన వధూవరులకు, గర్భవతికి, అత్త మామలకు దీనిపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎం ఎస్ వి కె బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో 73స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. కొత్తగా 11 కేంద్రాలు గుర్తింపు కొరకు ధరఖాస్తులు వచ్చాయన్నారు. స్కానింగు కేంద్రాలను మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. బాలికలు సంరక్షణపై ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి రమేష్, కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 26 ఫిర్యాదులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన 26 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితరలి ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గంలో సోమవారం పల్లె పండగ పంచాయితీ వారోత్సవాల్లో అనకాపల్లి మండలం గ్రామాల్లో కొత్తూరు, రామాపురం కాలనీ, సత్యనారాయణపురం, మూలపేట, పిసినికాడ, కసింకోట మండలం, వెదురుపర్తి, కసింకోట, బయ్యవరం, విస్సన్నపేట గ్రామాల్లో మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఇరువురు పాల్గొని రోడ్లకు కాలువలకు గ్రామాల్లో ప్రజల సమక్షంలో పంచాయతీరాజ్ నరేగా నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాలతోలి వారం రోజులు పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులకు అవకాశం కలిగిందని నాగ జగదీష్ గోవిందా అన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం షాపుల కేటాయింపు చంద్రబాబు పారదర్శకత, నిస్పాక్షికతకు ఉదాహరణ



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీలో భాగంగా లిక్కర్ షాపుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మద్యం షాపులు కేటాయించే డ్రా నేడు ఉదయం నుండి కొనసాగింది. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలకు 89,882 మంది దరఖాస్తు చేసుకోగా, డ్రా తీసి షాపులు కేటాయించారు. దీంతో లిక్కర్ షాపుల కేటాయింపుపై, ఏపీ మద్యం పాలసీపై చంద్రబాబును టార్గెట్ చేసి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల షాకింగ్ వ్యాఖ్యలు చేశారు.

కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు

ప్రభుత్వ పనుల్లో రాజకీయ జోక్యం వద్దని చెప్పిన సీఎం చంద్రబాబు మద్యం సిండికేట్లను అరికట్టడంలో రాజకీయ చోద్యం చూస్తున్నారన్నారు వైఎస్ షర్మిల. ఎక్కడికక్కడే అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై సిండికేట్లుగా ఏర్పడి మద్యం షాపులను దక్కించుకున్నారని తెలిసిందని వైఎస్ షర్మిల ఆరోపించారు. కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు దక్కాయంటే అసలేం జరిగిందో అర్థం చేసుకోవచ్చున్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ

మీ పారదర్శకత, నిస్పాక్షికత ఎంత గొప్పగా ఉందో అర్థం అవుతుందని చంద్రబాబును వైఎస్ షర్మిల టార్గెట్ చేశారు. మీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ సాగిందని షర్మిల విమర్శించారు. సాధారణ ప్రజలకు షాపులు దక్కకుండా రాష్ట్ర వ్యాప్తంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. ప్రాణాలు పోతాయని హెచ్చరికలు చేశారని వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.

ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరిస్తే సరిపోతుందా?

కూటమి నేతలకు కాదని పొరపాటున ఎవరికైనా లాటరి చిక్కితే, లైసెన్స్ ఇస్తారా ? లేక 30 శాతం కమీషన్ ఇస్తారా ? లేకుంటే చస్తారా ? అంటూ బెదిరించారని వైఎస్ షర్మిల ఆరోపించారు. మమ్మల్ని కాదని మద్యం ఎలా అమ్ముతారో చూస్తాం అంటూ బహిరంగంగానే సవాళ్లకు పాల్పడ్డారని ఆమె పేర్కొన్నారు. సీఎం గారు! ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరికలు జారీ చేస్తే సరిపోతుందా? చర్యలు ఏవి ? అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.

మీ పాపాల చిట్టాలు బయటపడకుండా ఇలా చేస్తున్నారా?

గత వైసీపీ "only cash" అని గుడిని మింగేస్తే ఇప్పుడు మీరు లింగాన్ని మింగేస్తున్నారు అంటూ చంద్రబాబును టార్గెట్ చేసి సెటైర్లు వేశారు. ప్రైవేటు పేరుతో తక్కువ ధర అని చెప్పి, మద్యం ఏరులై పారించి, వేల కోట్లు దోపిడీకి కూటమి సర్కార్ తెరలేపిందని మండిపడ్డారు. అందుకేనేమో మీ పాపాల చిట్టాలు రేపు బయటపడకుండా ఉండటం కోసం, పాత సర్కారు మద్యం స్కాములోని పాపాలపుట్టలు బద్ధలుకాకుండా జాగ్రత్త పడుతున్నారన్నారు వైఎస్ షర్మిల.

## ముగిసిన మద్యం షాపుల లాటరీ



**పాడేరు:** జిల్లాలో 40 మద్యం షాపుల నిర్వహణకు సోమవారం జరిగిన లాటరి ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాడేరులో పది, అరుకులో ఆరు, చింతపల్లిలో ఆరు, రంపచోదవారంలో పది, చింతూరులో ఎనిమిది మొత్తం 40 మద్యం షాపులకు గాను 1205 దరఖాస్తులు వచ్చాయని, ఐతే ఈ రోజు స్థానిక విఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన లాటరిలో గెలుపొందిన వారికి షాపులు కేటాయించడం జరిగిందని, కాగా గెలుపొందిన వారు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే తదుపరి గెలుపొందిన వారికి షాపు కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అన్ రిజర్వ్ కేటగిరీ లేకపోయినప్పటికీ పాడేరుకు సంబంధించి ఒక షాపుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న ఒక గిరిజనేతరునికి లాటరి లో రావడంతో తదుపరి వ్యక్తికి షాపు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ లాటరీలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, ఎక్సైజ్ సహాయ కమిషనర్ వి. మహేశ్వర్, రంపచోడవరం సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు నాగ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యకు అనువైన ప్రాంతం పాడేరు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు ఒక సురక్షిత ప్రాంతమని, భయాందోళనలు లేకుండా మెడికల్ విద్యార్థులు విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మెడికల్ విద్యార్థులకు సూచించారు. సోమవారం నుండి ఎంబిబిఎస్ తరగతుల ప్రారంభం సందర్భంగా మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ లాంచనంగా ప్రారంభించి హాజరైన విధ్యార్థులతో సమావేశమయ్యారు. ఈ ఏడాది నుండే పాడేరు వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభించాలని 50 మందికి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం ప్రవేశాలు కల్పించడం జరిగింది. కాగా 42 మంది విద్యార్థులు ప్రవేశం పొంది కళాశాలకు హాజరయ్యారు. వారితో పాటు వారి తల్లిదండ్రులను కూడా కళాశాలకు ఆహ్వానించిన కళాశాల యాజమాన్యం వారందరితో సమావేశం ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది నుండి మెడికల్ తరగతులు నిర్వహించాలన్న పట్టుదలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను పురస్కరించుకుని గత నెల రోజులుగా ఇంజినీరింగ్ అధికారులు అత్యంత కృషి చేసి మెడికల్ కళాశాలతో పాటు అనాటమీ, ఫిజియాలజి, బయో-కెమిస్ట్రీ ల్యాబులు, తదితరాలు పూర్తి చేసి అందివ్వడం గొప్ప విషయమని కొనియాడారు. అదేవిధంగా కొంత మంది తల్లిదండ్రులు పాడేరు అంటే వెనుకడుగు వేస్తున్నారని, ఎటువంటి సమస్యలు లేని ప్రశాంతమైన వాతావరణంలో వైద్య విద్యకు అనువైన ప్రాంతం పాడేరు అని కలెక్టర్ పేర్కొన్నారు. 15 ఏళ్ళ క్రితం తీవ్రవాద ప్రభావం ఉండేదని, ప్రస్తుతం తీవ్రవాదుల నుండి ఎటువంటి చర్యలు లేవని తెలిపారు. చాలా మంది దీనిని రిమోట్ ఏరియా అనుకుంటారని, కానీ రెండు గంటలలో విశాఖపట్నం చేరుకొని ఎక్కడికైనా వెళ్ళగలమని వివరించారు. జిల్లాలో సుమారు 1100 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించే పనులు జరుగుతున్నాయని, త్వరలో అవి పూర్తీ చేస్తామని చెప్పారు. అత్యంత ఆహ్లాదకర, ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనలు గురికాకుండా వైద్య విద్యను అభ్యసించాలని కోరారు. అన్ని రకాలుగా రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. మరో రెండు మూడు నెలలలో అన్ని సౌఖర్యాలు పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందని, ఆటస్థలం కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇక్కడ చదువుకున్న వారికి అవుట్ పేషంట్లు, ఇన్ పేషంట్లు అందుబాటులో ఉంటారని, ఇక్కడ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సికిల్సెల్ అనీమియా, మలేరియా లాంటి వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు కూడా వస్తాయని, వాటిపై అధ్యయనం చేయడానికి మెడికల్ విద్యార్థులకు అవకాశాలు ఉంటాయని, అదే విధంగా గిరిజన రోగులకు సేవలందించే అవకాశం కలగటం అదృష్టంగా భావించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో ఆయా శాఖల విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, సహాయ ప్రొఫెసర్లు విద్యార్థులను స్వంతంగా భావించి వారి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గిరిజనులు కూడా వారి వారి సంప్రదాయాలతో పాటు ఉన్నత విద్యలను అభ్యసిస్తున్నారని, గిరిజనులు గౌరవప్రదంగా, మంచిగా ఉంటారని కలెక్టర్ తెలిపారు.

సంయుక్త కలెక్టర్ డా. ఎం జే అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ 2010లో వైద్య విద్యను అభ్యసించానని తెలుపుతూ ఆనాటి అనుభవాలను వివరించారు. అన్ని వృత్తులలోకి వైద్య విద్యకు ప్రాధాన్యత ఉందని, డాక్టర్ అంటే ప్రాణాలు రక్షించేవాడని, అంతటి ప్రాధాన్యత ఉన్న విద్యను అభ్యసించడం గర్వంగా భావించాలన్నారు. పాడేరు కళాశాలలో ప్రారంభమైన మొదటి బ్యాచ్ రానున్న బ్యాచ్ లకు ఆదర్శంగా, నమూనాగా నిలవాలని ఆకాంక్షించారు. వారి తల్లిదండ్రులు గర్వ పడేలా విద్యను పూర్తీ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.హేమలత దేవి, మెడికల్ సూపర్ వైజర్ ప్రొ. విశ్వమిత్ర, నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ బి శ్రీనివాస్, ఎపిఎంఎస్ఐడిసి కార్యనిర్వాహక ఇంజినీర్ డి. అత్చుం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థుల, తల్లిదండ్రుల అభిప్రాయాలు**

నీట్ లో 594 వ ర్యాంకు పొందానని, పాడేరులో ప్రవేశం పొందటానికి వెనుకడుగు వేశానని, ఐతే, కళాశాల ప్రిన్సిపాల్, ఇతర విభాగాల అధిపతులు నన్ను ప్రోత్సహించారని తెలిపారు. ఇక్కడి వాతావరణం, తరగతి గది, ల్యాబ్, మ్యూజియం, వసతి పరిశీలించాక చాలా బాగుందని, ఇతర కళాశాలల కంటే మెరుగైన సౌఖర్యాలు కల్పించారని తెలిపారు.

**ఎంబిబిఎస్ అడ్మిషన్ పొందిన ధాత్రి, రాజమండ్రి**

తనకి గతంలో అపెండిసైటిస్ వచ్చి సుమారు పది రోజులు ఆసుపత్రిలో ఉన్నానని, అప్పుడు డాక్టర్లు తగు చికిత్స చేసి ఆరోగ్యం కాపాడారని, అప్పుడే నేను కూడా వైద్య వృత్తి చేయాలని నిర్ణయించుకున్నానని, దాని ప్రభావమే నన్ను ఎంబిబిఎస్ సీటు సాధించడానికి కారణమని చెప్పారు.

**లిఎంబిబిఎస్ అడ్మిషన్ పొందిన విద్యార్థి తండ్రి భాషాలి**

ఒంగోలు లోని ఒక ఊరిలో బంగారు నగల వ్యాపారం చేస్తున్న భాషా తన ఇద్దరు పిల్లలని డాక్టర్లుగా చూడాలని ఆశ పడి మొదటి అమ్మాయిని ఒంగోలు మెడికల్ కళాశాలలో జాయిన్ చేసారు. ప్రస్తుతం ఆమె మూడవ సంవత్సరం చదువుతున్నారు. రెండవ అమ్మాయికి పాడేరు కళాశాలలో రావటంతో వద్దనుకున్నప్పటికీ కళాశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రూప్ ఏర్పాటు చేసి మోటివేట్ చేసారని చెప్పారు. అంటే కాకుండా అతి తక్కువ కాలం లోనే కళాశాలను అద్భుతంగా తీర్చిదిద్దడం చూసి ఇక్కడి వారి పట్టుదల, కృషి ఆకర్షించాయని అందుకే కుమార్తెను కళాశాలలో జాయిన్ చేసానని పేర్కొన్నారు.

# దాల్చిన చెక్క తేనె మిశ్రమంతో ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు..



ఈ వేసవిలో కూల్‌డ్రింక్స్, గోలిసోడా లాంటి పానియాలు కాకుండా కొత్తగా ఆరోగ్యకరమైన డ్రింక్స్‌ను ట్రై చేయండి. నిమ్మరసం, చెరుకు రసం, పళ్ల రసాలు కూడా సాధారణమే. అయితే తేనెలో దాల్చిన చెక్క కలుపుకొని తాగితే బాడీని రీఫ్రెష్ మాత్రమే చేయకుండా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయ్. ప్రతీఒక్కరి ఇంట్లో వంటగదిలో ఉండే ఈ దాల్చిన చెక్క అందరికీ అందుబాటులో ఉంటుంది. దీని కోసం ఎక్కువ ఖర్చుపెట్టవలసిన అవసరం కూడా ఏర్పడదు.

**బరువు అదుపులో:** బరువును తగ్గించడానికి దీనికంటే మంచి డ్రింక్ లేదని చెప్పుకోవచ్చు. గోరువెచ్చని తేనె నీటిలో కొద్దిగా దాల్చిన చెక్కవేసుకొని ప్రతీ రోజు ఉదయాన్నే తాగితో బరువు త్వరగా తగ్గడమే కాకుండా పొట్టచుట్టూ కొవ్వు మాయమవుతుంది.

**కొలెస్ట్రాల్ స్థాయి:** శరీరంలో కొలస్ట్రాల్ స్థాయిని తగ్గించి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండెను ఆరోగ్యవంతంగా కూడా ఈ డ్రింక్ వుంచుతుందని వైద్యులు కుండబద్దలు కొడుతున్నారు.

**శరీరంలో మంట:** శరీరంలో మంట వేడిని కూడా ఈ దాల్చినచెక్క తేనె పానియం తగ్గిస్తుందని ఆయుర్వేదంతో పాటు అధునిక వైద్యులు కూడా చెబుతున్నారు.

**చర్మ ఆరోగ్యం:** ఇది చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. తేనె దాల్చిన చెక్క నీళ్లు తాగినా లేక ఆ మిశ్రమాన్ని అలాగే చర్మంపై రాసుకున్నా చర్మం కాంతివంతమౌతుంది. యాక్నె, చర్మం పగలడం కూడా తగ్గుతుందని సూచిస్తున్నారు.

**అల్సర్లు:** కడుపులో అల్సర్లు రాకుండా చేస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అసిడిటీ లాంటి ఇతర కడుపు జీర్ణ సమస్యలు ఏవి ఉన్నా ఈ దాల్చినచెక్క తేనె పానియంతో తొలగిపోతాయ్.

**ఆరోగ్య సంజీవినీ:** ప్రతి రోజు ఓ కప్పు తేనెనీటిలో దాల్చిన చెక్క వేసుకొని ఓ నెలపాటు తాగి ఆ ఫలితాన్ని తెలుసుకోవచ్చు. ఒకేసారి గుండె, చర్మం, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

**రోగనిరోధక శక్తి:** రోగనిరోధక శక్తిని కూ్డా పెంచే సామర్థ్యం ఈ పానియానికుంది. హానికరమైన వైరస్‌లను, బ్యాక్టీరియాను నశింపచేసే శక్తి ఈ మిశ్రమానికి ఉంది.

**యాంటీ ఆక్సిడెంట్లు:** దాల్చిన చెక్క తేనె పానియంలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ ఉండడంతో ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే ఆరోగ్యసమస్యల నుంచి బయటపడతాం. శరీరంలో ఏదైనా వాపు తున్న వెంటనే తగ్గిస్తుంది.

**హైడ్రేషన్:** దాల్చిన చెక్క తేనె మిశ్రమాన్ని తాగడం వల్ల శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. ప్రతీ రోజు ఈ కషాయాన్ని తాగితే మీరు డీహైడ్రేట్ అయ్యే అవకాశమే ఉండదు.

# రక్తంలో హెమోగ్లోబిన్ స్థాయి పెరగాలంటే ?




శరీరంలో హెమోగ్లోబిన్ లేకపోతే చాలా అనారోగ్య సమస్యలకు గురవుతారు. ఎర్ర రక్తకణాల్లో ఉండే ఈ ప్రొటీన్‌ను హెమోగ్లోబిన్ అంటాము. రక్త పరీక్షల ద్వారా ఇది రక్తంలో ఎంత స్థాయిలో ఉందో తెలుస్తుంది. వైద్యులు చెబుతున్న లెక్కల ప్రకారం పురుషుల్లో హెమోగ్లోబిన్ స్థాయి 14 నుంచి 18 లోపు, మహిళల్లో 12 నుంచి 16 లోపుండాలి. కొందరికి ఇది చాలా తక్కువ స్థాయిలో 8,9, 6 గా ఉంటుంది. వీరు ఎనేమియాతో బాధపడుతున్నట్లుగా పరిగణించవచ్చు. శరీరంలో మొత్తానికి ఆక్సిజన్‌ను సరఫరా చేసే పనిని హెమోగ్లోబిన్ చేపడుతుంది. హెమోగ్లోబిన్ స్థాయి తక్కువుంటే ఆక్సిజన్ కూడా తక్కువగా అంది బీపీ, అలసట, శ్వాస సంబంధిత సమస్యలకు గురౌతాము.

మందుల ద్వారా కన్నా ఆహారం ద్వారా హెమోగ్లోబిన్ స్థాయిని పెంచుకుంటే ఆరోగ్యం మెరుగుబడుతుంది. ఏ ఆహారం తింటే హెమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**బీట్‌రూట్:** బీట్‌రూట్‌లో హెమోగ్లోబిన్ స్థాయిని పెంచే ఐరన్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. పొటాషియం, మెగ్నీషియం, ఫైబబర్, ఫోలిక్ యాసిడ్ లాంటి పోషకాలు ఉంటాయ్. ఈ పోషకాలన్నీ ఎర్రరక్తకణాల స్థాయిని పెంచుతుంది. కాబట్టి బీట్‌రూట్‌ను తప్పనిసరిగా తీసుకోవాలి. చిన్న చిన్న ముక్కలుగా కట్‌చేసి జ్యూస్ చేసుకొని అలాగే తాగినా మంచి ఫలితం ఉంటుంది.

**నల్ల నువ్వులు:** నల్ల నువ్వుల్లో కూడా హెమోగ్లోబిన్‌ను ఉత్పత్తి చేసే పోషకాలు మెండుగా ఉంటాయ్. ఇందులో ఐరన్‌తో పాటు, కాల్షియం, మెగ్నీషియం, జింక్, విటమిన్ ఇ, విటమిన్ బి2, ఫోలేట్ ఉంటాయ్. ఈ నల్లనువ్వులను నేరుగానైనా లేక ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు.

**పళ్లు:** ఐరన్ కంటెంట్ ఉండే పళ్లను తీసుకోవాలి. పుచ్చకాయ, యాపిల్స్, దానిమ్మలో ఐరన్‌తో పాటు కాల్షియం, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ కంటెంట్ ఉంటాయ్. ప్రతి రోజూ సాయంత్రం, భోజనం తరువాత ఈ పళ్లను తీసుకుంటే శరీరంలో హెమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది.

**ఖర్జూరం, ఎండు ద్రాక్ష:** ఖర్జూరం ఎండు ద్రాక్షల్లో కూడా ఐరన్ ఉంటుంది. వీటిని ఉదయం లేవగానే పరిగడుపున వీటిని తింటే మంచి ఫలితం ఉంటుంది. ఇలా ప్రతీ రోజూ తింటే కేవలం కొన్ని వారాల్లోనే హెమోగ్లోబిన్ పెరుగుదలలో మంచి ఫలితం కనిపిస్తుంది.

**ఆకుకూరలు:** హెమోగ్లోబిన్ స్థాయి త్వరగా పెరగాలంటే రోజూ ఆకుకూరలు తినాల్సిందే. వీటిని ఉడికించి కర్రీలు చేసుకోవచ్చు లేదంటే కడిగి మిక్సిలో వేసి జ్యూసలుగా కూడా తాగవచ్చు.

**గుమ్మడిపండు విత్తనాలు:** గుమ్మడి విత్తనాల్లో కూడా ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. వీటిని పాలల్లో బ్రెడ్‌పైన, సలాడ్ పైన వేసుకొని తినవచ్చు. నేరుగా అలాగే తిన్నా కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ విత్తనాలను స్వీట్లపైన వేసి డెకొరేట్ చేస్తారన్న విషయం మనకు తెలిసిందే.

# ఈ ఆకును తింటే చాలు కిడ్నీలో రాళ్లు మాయం..!



రణపాల ఆకు, లేదా పాథర్‌చట్టా ఆకు, ఆయుర్వేదంలో ఎంతో ప్రసిద్ధి చెందిన ఒక ఆకు. ఇది తన అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలకు పేరుగాంచింది. ఈ ఆకును తీసుకోవడం వల్ల కిడ్నీలో ఏర్పడిన రాళ్లను కరిగించడంలో ఎంతో సహాయపడుతుంది. ముఖ్యంగా మూత్రపిండాల (కిడ్నీలు) ఆరోగ్యం మెరుగుపరచడంలో ఎంతో సహాయపడుతుంది.

**1.కిడ్నీ స్టోన్స్ నివారణ:**రణపాల ఆకును కిడ్నీ స్టోన్స్ నివారణలో సహాయపడే మూలికగా భావిస్తారు. ఈ ఆకు కిడ్నీలో నున్నితమైన రాళ్లను కరిగించడంలో సహాయపడుతుంది. ఇది మూత్రాన్ని పదునుగా చేసి, మునుపు ఏర్పడిన రాళ్లను వదిలించటానికి సహాయపడుతుంది.

**2. మూత్రపిండాల శుద్ధి:**రణపాల ఆకు మూత్రపిండాలకు శుభ్రతను అందిస్తుంది. ఈ ఆకు మూత్రపిండాలలో పేరుకుపోయే వ్యర్థాలను శుద్ధి చేసి, అవి సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. దీని విరేచన, మూత్రవిసర్జన లక్షణాల వల్ల మూత్రవిసర్జన బాగా జరిగి, మూత్రపిండాలలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి.

**3. డయూరిటిక్ లక్షణాలు:**రణపాల ఆకు డయూరిటిక్ (మూత్ర విసర్జనను పెంచే పదార్థం) గా పనిచేస్తుంది. దీని వలన మూత్రపిండాల ద్వారా ఎక్కువ మోతాదులో మూత్రం బయటకు వెళ్ళి, శరీరంలో నిలిచే ఉప్పు, నీటి మోతాదులు తగ్గుతాయి. ఇది మూత్రపిండాల పనితీరును మెరుగుపరచడంలో తోడ్పడుతుంది.

**4. కిడ్నీ వ్యాధులను నివారించడం:**రణపాల ఆకు మూత్రపిండాలకు చెందిన వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. దీని నాచురల్ యాంటీఇన్‌ఫ్లమేటరీ (వాపును తగ్గించే) లక్షణాలు మూత్రపిండాల వాపును తగ్గించడానికి ఉపయోగపడతాయి. కిడ్నీ నెఫ్రైట్ వంటి వ్యాధులు ఉన్నవారు ఈ ఆకు నుంచి లభించే ప్రయోజనాలను పొందవచ్చు.

**5. వైరల్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ:**రణపాల ఆకును శరీరంలోని కిడ్నీలపై రక్షణకరమైన చర్యల కోసం ఉపయోగిస్తారు. మూత్రపిండాలపై వ్యాధికారక వైరస్‌లు మరియు బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా కాపాడుతుంది. మూత్ర పిండాలకు సంబంధించిన ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో కూడా దీని ప్రభావం ఉంది.

**6. పునర్నవ చూర్ణం ద్వారా**

**ఉపయోగాలు:**పునర్నవ ఆకులను చూర్ణ రూపంలో తీసుకోవడం ద్వారా, వీటి అన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఆయుర్వేదం ప్రకారం, ఈ చూర్ణం మూత్రపిండాల పనితీరును
మెరుగుపరుస్తుంది, మూత్రపిండాల్లో ఏర్పడే రాళ్లను కరిగిస్తుంది, మరియు శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడుతుంది.

**7. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు:** రణపాల ఆకు యాంటీఆక్సిడెంట్లలో సమృద్ధిగా ఉంటుంది. ఇవి మూత్రపిండాలను హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, తద్వారా మూత్రపిండాల కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. దీని వలన కిడ్నీల కణాలు



దెబ్బతినకుండా ఉండి, ఆరోగ్యకరమైన పని కొనసాగుతాయి.

**8. బ్లడ్ ప్రెజర్ నియంత్రణ:** రణపాల ఆకును తీసుకోవడం వలన బ్లడ్ ప్రెజర్ ని కూడా నియంత్రించవచ్చు. అధిక రక్తపోటు కిడ్నీల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కానీ రణపాల ఆకు విరేచన లక్షణాల వలన అధిక రక్తపోటు తగ్గి, కిడ్నీలపై ఒత్తిడి తగ్గుతుంది.

**9. శరీరంలో తేమ:** మూత్రపిండాల పనితీరు సరిగ్గా లేకపోతే, శరీరంలో నీరు నిల్వ అవుతుంది. రణపాల ఆకు, మూత్ర విసర్జన ద్వారా ఈ నీటిని బయటకు పంపిస్తుంది. శరీరంలో ఉన్న నీటి మోతాదు సరైన స్థాయిలో ఉండటానికి ఈ ఆకు ఎంతో సహాయపడుతుంది.

**రణపాల ఆకులను ఎలా ఉపయోగించాలి:** రణపాల ఆకులను రసంగా తాగడం ద్వారా దీని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దీనిని రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల మూత్రపిండాల పనితీరు మెరుగుపడుతుంది. ఆకుల నుంచి తీసిన కషాయాన్ని సేవించడం ద్వారా మూత్రపిండాల ఆరోగ్యం కాపాడవచ్చు. మార్కెట్‌లో దొరికే పునర్నవ చూర్ణం తగిన మోతాదులో తీసుకోవడం ద్వారా కూడా మంచి ఫలితాలు పొందవచ్చు.

రణపాల ఆకు మూత్రపిండాల ఆరోగ్యానికి ప్రాథమికమైన సహాయం అందిస్తుంది. దీని సహజ లక్షణాలు కిడ్నీల పనితీరును మెరుగుపరచడంలో కీలకంగా ఉంటాయి. ఆయుర్వేదం వంటి వైద్య విధానాలలో దీని ప్రాముఖ్యతను చాటి చెబుతారు.

# బిర్యానీ తిన్న తర్వాత కూల్ డ్రింక్ తాగుతున్నారా?

బిర్యానీ తినేటప్పుడు కొంతమంది సాధారణంగా కూల్ డ్రింకులు తాగుతుంటారు. ఇది కొన్ని సందర్భాల్లో రుచికరంగా అనిపించినప్పటికీ, దీని ప్రభావాలు ఆరోగ్యపరంగా ఆలోచించాల్సినవే. బిర్యానీ అంటే వేడి, మసాలా, చక్కని పోషకాలతో కూడిన భోజనం. కూల్ డ్రింకులు, విరుద్ధంగా, ఎక్కువగా చక్కెరలు, కార్బోనేషన్, మరియు సింథటిక్ రసాయనాలతో తయారవుతాయి. ఈ కలయిక శరీరంపై కొన్ని ప్రతికూల ప్రభావాలను కలిగించవచ్చు.

**1. జీర్ణ సమస్యలు:**బిర్యానీ సహజంగా బరువైన ఆహారం, దీన్ని జీర్ణం చేయడానికి కొంత సమయం పడుతుంది. కూల్ డ్రింకులోని కార్బనేషన్ జీర్ణక్రియను ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా గ్యాస్ లు ఏర్పడటానికి కారణమవుతుంది. ఫిజ పానీయాలు పేగుల్లో గ్యాస్ ఏర్పరచి, అజీర్ణం, పొట్ట నొప్పి, మరియు ఉబ్బరం (బ్లోటింగ్) వంటి సమస్యలను పెంచుతాయి.

**2. చక్కెర స్థాయిలు పెరగడం:**కూల్ డ్రింకుల్లో ఉన్న అధిక స్థాయిలో చక్కెర రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుంది. బిర్యానీలో ఇప్పటికే ఉన్న కార్బోహైడ్రేట్లు, కొవ్వులు ఈ ప్రభావాన్ని మరింత పెంచి, శరీరంలో చక్కెర స్థాయిలు అనవసరంగా ఎక్కువ అవుతాయి. ఇది ముఖ్యంగా మధుమేహ రోగులు లేదా చక్కెర నియంత్రణ సమస్యలతో బాధపడుతున్న వారికి హానికరం.

**3. అమ్లత్వం పెరగడం:**కూల్ డ్రింకులు అత్యధికంగా యాసిడ్ అనగా ఫాస్ఫోరిక్ యాసిడ్ వంటి పదార్థాలతో కూడి ఉంటాయి. బిర్యానీ తిన్న తర్వాత పేగుల్లో సహజంగా ఉండే గ్యాస్ట్రిక్ యాసిడ్స్ కి తోడు, కూల్ డ్రింకు లోని యాసిడ్స్ జీర్ణ వ్యవస్థలో గల అమ్లాన్ని పెంచుతాయి. దీని వలన గ్యాస్, హార్ట్‌బర్న్ వంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయి.

**4. కిడ్నీ , కాలేయంపై ప్రభావం:**కూల్ డ్రింకుల్లోని అధిక చక్కెరలు మరియు ప్రిజర్వేటివ్లు కాలేయంపై మరియు కిడ్నీలపై ఒత్తిడిని పెంచుతాయి. బిర్యానీలో ఉన్న ప్రొటీన్లు, కొవ్వులు ఇప్పటికే శరీరానికి అధిక శక్తిని ఇస్తాయి. కూల్ డ్రింకులతో పాటు తీసుకోవడం వలన శరీరంలో టాక్సిన్ లు ఎక్కువ అవుతాయి, ఇది కాలేయం మరియు కిడ్నీ పనితీరును ప్రభావితం చేస్తుంది.

**5. ఒబేసిటీ, గుండె సమస్యలు:**కూల్ డ్రింకులోని అధిక స్థాయిలో చక్కెరలు మరియు కేలరీలు శరీరంలో కొవ్వు పెరుగుదలకి కారణమవుతాయి. బిర్యానీ సహజంగానే హై కాలరీ ఆహారం, దీని కారణంగా ఒబేసిటీ, అధిక రక్తపోటు మరియు గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ రెండింటిని తరచూ తీసుకోవడం రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగటానికి దారితీస్తుంది.

**6. శక్తి తగ్గడం:** కూల్ డ్రింకులు ఎక్కువగా తాగడం వలన మధుమేహ మరియు



రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తక్షణమే పెరిగి, తరువాత త్వరగా తగ్గిపోతాయి. ఇది శరీరంలో ఉత్సాహాన్ని తగ్గిస్తుంది, చలాకీగా ఉండే శక్తిని కోల్పోవటానికి కారణం అవుతుంది. బిర్యానీ లాంటి రుచికరమైన ఆహారం తిన్నప్పుడు తక్షణమే కూల్ డ్రింకులు తాగడం వలన, ఈ ఫలితాలు స్పష్టంగా కనపడతాయి.

**7. మూత్రపిండాలకు ముప్పు:**బిర్యానీతో పాటు కూల్ డ్రింకు తీసుకోవడం మూత్రపిండాల పై విషపదార్థాల పేరుకుపోవడానికి కారణం అవుతుంది. కూల్ డ్రింకులు కిడ్నీల ద్వారా డిటాక్సిఫికేషన్ ప్రక్రియను ప్రభావితం చేస్తాయి. దీని వలన, దీర్ఘకాలంలో కిడ్నీ సంబంధిత సమస్యలు రావచ్చు.

బిర్యానీతో కూల్ డ్రింకులను తాగడం రుచికి, సమయానికి అనుకూలంగా అనిపించినా, దీర్ఘకాల ఆరోగ్యపరమైన సమస్యలను కలిగించే ప్రమాదం ఉంది. చక్కెరలు, యాసిడ్స్, మరియు అధిక కేలరీలు శరీరానికి ప్రతికూల ఫలితాలను కలిగించవచ్చు. కాబట్టి, ఈ కలయికను తగ్గించి, బదులుగా నీరు లేదా ఆరోగ్యకరమైన పానీయాలను తీసుకోవడం ఉత్తమం.

# అలా స్వామి తన జాడను తెలిపాడట

రాముడు ... కృష్ణుడు ... శివుడు ... హనుమంతుడు ఇలా ఏ దేవుడైనా స్వయంభువుగా ఆవిర్భవించిన క్షేత్రాలను పరిశీలిస్తే, ఒక్కో చోట స్వామివారు ఆవిర్భవించిన తీరు ఒక్కోరకంగా ఆసక్తికరంగా వుంటుంది. అలా స్వామివారు ఆవిర్భవించిన విధానమే ఆ క్షేత్ర మహాత్మ్యంగా భక్తులు చెప్పుకుంటూ వుంటారు ... అక్కడి దైవాన్ని తమ ఇలవేల్పుగా భావించి కొలుస్తుంటారు.

అలా ఒక ఆసక్తికరమైన కథనంతో నృసింహస్వామి బయటపడిన క్షేత్రమే 'సింగోటం'. మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో విలసిల్లుతోన్న ఈ క్షేత్రం, ప్రసిద్ధి చెందిన నృసింహస్వామి క్షేత్రాల్లో ఒకటిగా చెప్పబడుతోంది. ఇక్కడ స్వామి వెలుగుచూసిన తీరు మహిమాన్వితమైనదని స్థానికులు చెబుతుంటారు.

శిలారూపంలో ఒక పొలంలో ఆవిర్భవించిన నృసింహస్వామి, ఆ పొలంలో రైతు పనులకు తరచూ అడ్డుపడుతుంటాడు. అయినా ఆ రైతు ఆ రాయి కదలికనుగానీ, దాని ప్రత్యేకతను గాని గుర్తించలేకపోతాడు. దాంతో స్వామి ఓ భక్తుడికి కలలో కనిపించి తన జాడను తెలుపుతాడు. ఆ భక్తుడు గ్రామస్తులకు విషయం చెప్పి, పొలంలో శిలా రూపంలో వున్న స్వామిని గుర్తించి, ప్రస్తుతం వున్న చోటున ప్రతిష్ఠించడం జరిగింది.

అలా స్వామి తన జాడను తెలిపి వెలుగులోకి రావడం



# స్వప్నం ద్వారా అనుగ్రహించే బాబా


తనని విశ్వసిస్తోన్నవారిని తాను సదా కనిపెట్టుకునే వుంటానని శిరిడీ సాయిబాబా సెలవిచ్చాడు. ఆ మాటకి కట్టుబడే ఆయన తన భక్తులను కరుణిస్తూ ... కాపాడుతూ వస్తున్నాడు. ఆపదల నుంచి ... ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి ... అనారోగ్యాల నుంచి బాబా కాపాడుతూ ఉంటాడని ఆయన భక్తులు భావిస్తుంటారు. అందుకు నిదర్శనంగా అనేక సంఘటనలను చూపుతుంటారు.

ఈ నేపథ్యంలో బాబా స్వప్న సాక్షాత్కారానికి ... ప్రత్యక్ష దర్శనానికి తేడా లేకపోవడం ఆయన భక్తులకు ఆనందాశ్చర్యాలను కలిగిస్తూ వుంటుంది. స్వప్నంలో బాబా కనిపించడం ... అది కలే కదా అనుకుంటే ఆయన నిజంగానే వచ్చిన ఆనవాళ్లు కనిపించడమనేది చాలామంది భక్తుల విషయంలో జరిగింది. ఒక భక్తురాలు అనారోగ్యంతో బాధపడుతూ వుంది. వ్యాధి బాగా ముదిరిపోయిందనీ, ఇక చికిత్సకి లొంగదని గ్రహించిన వైద్యులు పట్నంలోని పెద్ద ఆసుపత్రికి ఆమెని పంపిస్తారు.

అక్కడి వైద్యులు మరునాడు ఉదయం నుంచి ఆమెకి పరీక్షలు చేయడం ఆరంభిస్తామని చెబుతారు. తనని ఈ వ్యాధి బారి నుంచి కాపాడమని ఆ భక్తురాలు బాబాకు మొరపెట్టుకుంటుంది. ఆ రాత్రి స్వప్నంలో ... విషం ఒక ప్రవాహంలా ఆమె వైపుకి దూసుకురాసాగిందట. ఆమె బాబా అని ఆర్తితో పిలవడంతో, ఆయన వెంటనే ఆ ప్రవాహానికి తన చేతిని అడ్డుగా వుంచి ఆపడమే కాకుండా, ఆమె నుదుటున విభూతి పెడతాడు తానుండగా ఆమెకి వచ్చిన భయం లేదని చెబుతాడు.

అది కలేననుకున్న ఆమె తన నుదుటున విభూతి దిద్దబడి వుండటం చూసుకుని ఆశ్చర్యపోతుంది. ఆమెని పరీక్షించిన వైద్యులు, వ్యాధి తీవ్రత తాము అనుకున్నంతగా లేదనీ ... కొన్ని రోజులపాటు మందులువాడితే సరిపోతుందని చెప్పి పంపించి వేస్తారు. తనని కాపాడింది బాబాయేనని గ్రహించిన ఆ భక్తురాలు ఆనందంతో పొంగిపోతుంది. మరో భక్తుడికి కూడా బాబా ఇలాగే స్వప్నంలో కనిపిస్తాడు. బాబా తనకి చేసిన మేలుకి గాను ఆ భక్తుడు స్వప్నంలో ఆయనకి కృతజ్ఞతలు తెలియజేస్తాడు. అక్షింతలతో తనని ఆశీర్వదించమని ఆయనని కోరతాడు.

భక్తుడి మాట కాదనలేక బాబా అలాగే చేస్తాడు. మెలకువ వచ్చిన తరువాత అది స్వప్నమే అయినందుకు ఆ భక్తుడు నిరాశ చెందుతాడు. అయితే ఆ పక్కనే కొన్ని అక్షింతలు పడి వుండటం చూసి ఆశ్చర్యపోతాడు. ఇలా బాబాను స్వప్నంలో దర్శించామనుకున్న భక్తులు, ప్రత్యక్షంగా ఆయన ఆశీస్సులను అందుకున్నారు ... అనుగ్రహాన్ని పొందారు.



# ఘనంగా రావణ దహనం వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బ్రహ్మ కుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు లో భాగంగా రావణ దహనం వేడుకలు ఘనంగా జరిగాయి. నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత భాగ్చి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీక దశరా పండగ అని అభివర్ణించారు. నరకాసురుడిని దుర్గాదేవి మహిషాసుర మర్ధిని అవతారంలో సంహారం చేసిన రోజు అని గుర్తు చేశారు. విశాఖలో నేరాలు అదుపులో వుండేలా చర్యలు చేపట్టాం అన్నారు. బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి మాట్లాడుతూ, ఉత్తర భారత దేశంలో మాత్రమే జరుపుకునే రావణ దహనం వేడుకలు విశాఖ ప్రజలు కోసం నిర్వహించాం అన్నారు. దసరా పండగ పేరుతో ప్రజలు జంతు హింస చేయడం సరికాదు అని హితవు పలికారు. మానవుడు జంతు మాంసం తినడం వల్ల రాక్షస గణాలు పెరుగుతాయి అన్నారు. రాక్షస సంహారం కోసమే దుర్గాదేవి అమ్మవారు మహిషాసుర మర్ధిని అవతారం ఎత్తారు అని గుర్తు చేశారు. నగర పోలీసు కమిషనర్ ప్రజలు మేలు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు అని కొనియాడారు. అనంతరం సిపి రావణ దహనం కార్యక్రమం ప్రారంభించారు. సంఘ మిత్ర సంస్థ విద్యార్థులు వేషధారణలో ఇట్టే ఆకట్టుకున్నారు. ఈ కార్య క్రమంలో సిపి కుటుంబ సభ్యులు, బ్రహ్మ కుమారిస్ సంస్థ ప్రతినిధి నారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జమ్మి చెట్టు నాటి పెంచండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఒక్కరూ జమ్మి చెట్టు నాటి పెంచండి పూజించండి అని కృష్ణా యూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి డాక్టర్ సుంకరి రామకృష్ణారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం సీతమ్మ ధారలోని జివిఎంసి పార్క్ లో జమ్మి చెట్టు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు.

తులసి , ఉసిరి , మారేడు , వేప , మోదుగ, రావి , జమ్మి వంటి ఆయుర్వేద గుణాలు గల చెట్లని మనం దేవతా వృక్షాలుగా పూజిస్తామన్నారు.ఆయుర్వేద మందులలో జమ్మిచెట్టు ఆకు, పువ్వులు, విత్తనాలు, చెట్టు బెరడు అన్నీ ఉపయోగిస్తారు. కొన్ని జమ్మి ఆకులు, కొంచం చెట్టు బెరడు, రెండు మిరియాలు నూరి మాత్రలు చేసుకొని మజ్జిగతో వేసుకుంటే అతిసార వ్యాధి తగ్గుతుంది. జమ్మి ఆకుల నుండి పసరు తీసి దానిని

పుళ్ళు ఉన్న చోట రాస్తే కుష్ఠువ్యాధి నశిస్తుంది. జమ్మి పూలను చెక్కరతో కలిపి సేవించడం వలన గర్భస్రావం జరగకుండా నిరోధించబడుతుంది. జమ్మి చెట్టు బెరడు దగ్గు, ఆస్తమా మొదలైన వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుంది. ఇలా ఎన్నో రోగాలకు ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు విశ్లేషిస్తున్నారు అని పేర్కొన్నారు. అందుకే ఈ చెట్టుకు సురభి బంగారం అనే పేరు వచ్చింది అన్నారు. పంచ బిల్వాష్టకాలలో జమ్మి ఒకటి అని వివరించారు.

# ఆధ్యాత్మిక శోభతో వైభవంగా పంచ రాత్రి ఉత్సవాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని పలు ప్రాంతాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తకోటికి కన్నుల పండుగగా కొనసాగిన తీరు లోకవిదితం. జివీఎంసీ 95 వార్డు పరిధిలోని పురుషోత్తపురం వాసులు కంఫర్ట్ హోమ్స్ ఆధ్యాత్మిక వేదికపై దైవీ భావనలు వెదజల్లుతూ శ్రీ విజయ గణపతి ఆలయ కమిటీ నిర్వహించిన పంచమ రాత్రుల పూజ వేడుకలు ఆదివారం వైభవం గా ముగిశాయి. సకల శుభప్రదాతగా దర్శనం ఇచ్చిన కనకదుర్గమ్మను దర్శించు కోవడానికి జీవి కాలనీ, హెచ్ బి కాలనీ పరిసర ప్రాంత భక్తులు అసంఖ్యాకంగా తరలి వచ్చారు. వి నారాయణ, సత్యవతి దంపతులు సహకారంతో ప్రతిష్ఠించిన దుర్గ మాత విగ్రహానికి వేద పండితులు భాస్కర రావు శర్మ, ఆలయ అర్చకులు రామారావు శర్మ పూజాక్రతువు నిర్వహించారు. పుణ్యాహవచనం, సహస్ర నామావళి, సామూహిక కుంకుమ పూజ, లలితా పారాయణ, మూలా నక్షత్రం నాడు పిల్లలచే సరస్వతి పూజ, లోక హితవును కాంక్షించే చండీ హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. దిగ్విజయంగా పూజలు పూర్ణాహుతితో సమాప్తం అయిన తర్వాత ఆదివారం అమ్మవారిని నిమజ్జనానికి అంబరాన్నంటే నామస్మరణతో నివాసితులు తరలించారు. కార్యక్రమ నిర్వహణలో ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి సింహాచలం మాస్టర్, కార్యదర్శి తాడిమేటి మాధవ్, ఇతర కార్యనిర్వాహకవర్గ సభ్యులు, అసోసియేషన్ ప్రతినిధులు సహకరించారు.

# కాలం చెల్లనున్న పెరియార్ సిద్ధాంతం



కొణిదెల పవన్ కళ్యాణ్



ఈ వి రామస్వామి (పెరియార్ )



తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయానిది స్టాలిన్

సనాతన ధర్మం కరోనా, మలేరియా, తదితర వ్యాధుల వంటి వైరస్ అని దాన్ని నాశనం చేస్తామన్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు, సినీమా నటుడు, ప్రస్తుత తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిది స్టాలిన్ గత ఏడాది ఒక సభలో సనాతన ధర్మంపై చేసిన దారుణమైన ప్రకటనకు ఇటీవల ప్రముఖ సినీ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తిరుపతిలో వారాహి సభలో తమిళంలోనే తిప్పి కొట్టటం తెలిసిందే. దీనితో తమిళ నాడులో పవన్కళ్యాణ్ కి హిందూ సనాతనవాదులు,ధార్మిక ఆధ్యాత్మక వాదులు, అన్నా డి ఎం కే పార్టీ నేతలు, కార్యకర్తల మద్దతు భారీగా లభించటం అధికార డి ఎం కే పార్టీకి కలవరం కలిగిస్తోంది. అతిగా ప్రేలిన ఉదయనిది స్టాలిన్ నోటి మాటపడిందని చెప్పాలి.

అసలు విషయానికి వస్తే ఏ. ఈ వి సుబ్రహ్మణ్యం (తరువాత మహిళలు ఇచ్చిన బిరుదు "పెరియార్ ") సిద్ధాంతాన్ని తమిళ ప్రజల్లో నాటుకు పోయిన తీరు అది వారి మనసుల నుండి దూరం కాకుండా వస్తున్న సుబ్రహ్మణ్యం, అన్నాదురై, కరుణానిది, స్టాలిన్ అయన కొడుకు ఉదయనిది స్టాలిన్ వరకు, శ్రీ పరంపరాగా కొనసాగిస్తు ఎన్నికల్లో లబ్ధిపొందెందుకు చేస్తున్న ఆలోచనలో భాగంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్థాలిన్ కుమారుడు 46 ఏళ్ళ వయసున్న ఉదయనిధి స్థాలిన్ గత సంవత్సరం సనాతన ధర్మం పై దండెత్తాడు.సనాతన ధర్మం ఒక వైరస్ లాంటిది దాన్ని నాశనం చేస్తామని ఆనాడు ఒక సభలో సనాతన ధర్మం పట్ల తీవ్ర అవమానకరంగా రంకెలు వేసినందుకు అనేక రాష్ట్రాల్లో అతని మీద కేసులు పెట్టటం, సుప్రీం కోర్ట్ ఇలాంటి సున్నిత విషయం పై అలా మాట్లాడినందుకు అతడిని మందలించటం జరిగింది కూడా.

నాటినుండి హిందూ దేవాలయాలకు, సనాతనవాదులకు కొదవలేని తమిళనాడులో పెరియార్ సిద్ధాంతం ఒంటపట్టించుకున్న డి ఎం కే పార్టీ పట్ల మౌనంగా నిరసన వ్యక్తం అవుతోంది.

ఒకవిధంగా తమిళనాడులో అంతగా మనుగడ లేని జాతీయ పార్టీలు మినహా ప్రాంతీయ పార్టీలు డి ఎం కే అయినా, అన్నా డి ఎం కే అయినా మరి ఇతర ప్రాంతీయ పార్టీ అయినా "డి" అంటే ద్రవిడకం అనే పదం రాకుండా పార్టీ పేరు పెట్టరు. ద్రవిడకం అనే నినాదం బడుగు బలహీన వర్గాలకి చెందిన అత్యాధిక సంఖ్య వున్న తమిళ ప్రజల్లో అధికభాగం పెనవేసుకు పోయిన కారణంగా వారికి రాజకీయ లబ్ధి పొందగలుగుతున్నారు.

ప్రస్తుతం కాలం చెల్లిన పెరియార్ సిద్ధాంతం నిలుపుకునేందుకు తద్వారా అధికారం పొందేందుకు పెరియార్ రెచ్చగొట్టివదలిన ద్రావిడకర్ కజగం ద్వారా తీవ్ర వ్యతిరేకతను పెంచి పోషించే సనాతన ధర్మమే వారికి విడవకుండా దొరికిన నినాదం.

అసలు ఈ పెరియార్ ఎవరూ కదా కమామీషు కొస్తే - అసలు పేరు ఈ వి సుబ్రహ్మణ్యం. ఆయన కుటుంబం స్థానికత ఏమాత్రం లేని తమిళనాడుకు వలసవచ్చిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన కన్నడ బలిజలు.అయితే తమిళనాడు లోనే పుట్టి పెరిగిన ఈరోడ్ వేంకట రామస్వామి పూర్వపు మద్రాసు ప్రెసిడెన్సీలోని ఈరోడ్ పట్టణంలో 1879 వ సంవత్సరం సెప్టెంబర్ 17 వ తారీఖున జన్మించిన ఆయన చేపట్టిన ఉద్యమాలకుగాను పెరియార్ గా, తందై పెరియార్ గా, రామస్వామిగా, ఇ.వి.ఆర్.గా కూడా తమిళ నాట ప్రసిద్ధి చెందాడు. తదనంతర కాలంలో తమిళనాడులో ఆత్మగౌరవ ఉద్యమం పేరుతో భారత్ నుండి విడగొట్టి దక్షణ భారత్ ని ఒక ద్రవిడ ప్రత్యేక దేశంగా మార్చాలని కలలు కని ఒక ఉద్యమం నిర్వహించాడు. ఉత్తర భారత దేశంలో అధికంగా మాట్లాడే హిందీ భాష ద్వారా

దక్షిణ భారతీయులను రాక్షసులుగా, వానరులుగా చిత్రీకరిస్తున్నారని తమిళ్లో నూరిపోసిన ఇతను రామాయణాన్ని, రాముడిని ఈయన తీవ్రంగా విమర్శించాడు. దానికి తోడు 1904లో ఆయన కాశీ విశ్వనాథుడి దర్శనార్థం వెళ్ళినపుడు అక్కడ అతనికి జరిగిన అవమానంతో నాస్తికుడిగా మారాడని చెప్తారు.అప్పటి నుండి హిందూ మతాన్ని అందులోని కులవ్యవస్థను అసహ్యించుకున్నాడు. మరీ ముఖ్యంగా బ్రాహ్మణ వర్గాన్ని విపరీతంగా ద్వేషించాడు. ఆ ద్వేషించటమే ఒక అనాగరితగా మారింది.

1919 నుండి 1925 వరకు కాంగ్రెస్ పార్టీలో ఉండి దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడిన పెరియార్ గాంధీజీ తో కొన్ని సిద్ధాంతిక పరమైన విషయాల్లో విభేదించి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అనంతరం "జస్టిస్" అనే పార్టీని స్థాపించి కొందరు అనుచరులతో కలసి దేశ స్వాతంత్ర్యం మాట వదలేసి సాంఘిక సమానత్వం కోసం తన ఉద్యమాన్ని మల్లించాడు. అన్ని కులాల వారికీ సమానంగా దేవాలయ ప్రవేశార్హత ఉండాలన్న నినాదం మొదలెట్టిన అయన 1937 వ సంవత్సరంలో రాజాజీ నేతృత్వంలోని మద్రాస్ ప్రెసిడెన్సీలోని కాంగ్రెస్ ప్రభుత్వం హిందీ భాషను మద్రాసు రాష్ట్ర పాఠశాలల్లో ప్రవేశపెట్టినపుడు పెరియార్ తన జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో హిందీ వ్యతిరేకోద్యమాన్ని పెద్దయెత్తున చేపట్టి చివరికి హిందీ బోధనను తమిళ నాట రద్దు అయ్యేలా పోరాటం చేసాడు.

తరువాత ఈయన పార్లమెంటరీ రాజకీయాల మీద విశ్వాసం సన్నగిల్లి తన జస్టిస్ పార్టీని "ద్రావిడర్ కళగం" అనే సామాజకోద్యమ సంస్థగా మార్చాడు.

ఆసమయంలోనే పార్లమెంటరీ రాజకీయాలవైపు మొగ్గుచూపిన కొందరు అనుచరులు ఆయన నుండి విడిపోయారు. ఆ విడిపడిన గ్రూపుకి అన్నాదురై నాయకత్వం వహించి 17 సెప్టెంబర్ 1949 లో ద్రవిడ మున్నేట్ర కళగం (డి.యమ్.కె.) అనే పేరుతో కొత్త పార్టీ ప్రారంభించటం జరిగింది. అన్నాదురై పాలన లో కొంతకాలం డి ఎం కే అధికారంలో వుండి 1969లో మరణించగా ఎం. కరుణానిధి డి ఎం కే పార్టీ పగ్గాలు చేపట్టి అధికారం వైపు పార్టీని నడిపారు. అప్పటివరకు కరుణానిధి నాయకత్వంతోని డిఎం కే లో వున్న ప్రముఖ తమిళనటుడు ఎం జి రామచంద్రన్ కరుణానిది తో విభేదించి డి.యమ్.కె. నుండి విడిపోయి అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఎ.ఐ.ఎ.డి.యమ్.కె.) అనే పేరుతో మరో పార్టీ స్థాపించారు.

అయితే అప్పటివరకు కాంగ్రెస్ పార్టీ కి పట్టుకొమ్మగా వుండి కామరాజ్ నాడర్ అనంతరం ద్వి తీయ శ్రేణి నాయకులు జి కే మూపనార్, ఆర్ వెంకటరామన్,పి చిదంబరం, జయంతి నటరాజన్ లాంటి కరడు కట్టిన వందలాది కాంగ్రెస్ నేతలు, వాదులున్నప్పటికి, పెరియార్ సిద్ధాంతంతో వచ్చిన ఈ రెండు పార్టీల ప్రభావంతో ఒక వర్గం తమిళులను విపరీతంగా ఆకట్టుకోవటంతో ఇంచుమించు నేటివరకు తమిళనాడు రాజకీయాలను డిఎం కే, ఏ ఐ డి ఎం కే పార్టీలే శాసిస్తున్నాయని వేరే చెప్పాల్సిన పని లేదు.

ఇంతేకాక పెరియార్ అప్పట్లో తమిళ సమూజంలో ప్రబలంగా ఉన్న కుల మనోభావాలు, మూఢ నమ్మకాలను పెకిలించి వేయాలనుకున్నాడు. కాబట్టి, మూఢనమ్మకాలపై పోరాడేందుకు, అతను నల్ల చొక్కాను ధరించేలా ఎంచుకుని అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేశారు. దీనికి మరొక్కసారి ముందుకెళ్లి విషయాలు పరిశీలిస్తే కాంగ్రెస్ కి రాజీనామా చేసే ముందు 1925లో కంచిలో జరిగిన ప్రాంతీయ కాంగ్రెస్ సమావేశంలో అంటరానివారిని దేవాలయాల్లోకి అనుమతించాలని, బ్రాహ్మణేతరులకు రిజర్వేషన్ కల్పించాలని తీర్మానాన్ని ప్రతిపాదించారు. అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్రాహ్మణవర్గం దీనిని వ్యతిరేకించారు. దీనికి ఆగ్రహం కలిగిన రామస్వామి బ్రాహ్మణ సభ్యుల కులతత్వాన్ని ఖండించి కాంగ్రెస్ పార్టీని వీడింది కూడా అప్పుడే . దానితో చిర్రెత్తిన ఆయన కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన రామస్వామి ద్రవిడ ప్రజల స్వేచ్ఛ కోసం 'ఆత్మగౌరవ ఉద్యమం' ప్రారంభించాడు . వైదిక మతాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, ఇలాంటి సంప్రదాయాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. 1926 నుంచి తమిళనాడులో పలుచోట్ల మహాసభలు నిర్వహించి అవగాహన కల్పించారు. మనుస్మృతి, రామాయణాన్ని తగుల బెట్టారు. బ్రాహ్మణ రాజ్యాన్ని నిర్మూలించడమే నా ధ్యేయం అని ఉద్ఘమించాడు.

జీవితంలోని అన్ని రంగాలలో బ్రాహ్మణుల పురోగతినే లక్ష్యంగా చేసుకుని ఆత్మగౌరవ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. దేవాలయాలను బహిష్కరించాలని, వివాహ వేడుకల్లో బ్రాహ్మణ పూజారులకు అనుమతి వద్దనే నినాదంతో తమిళనాడు రాజకీయ, సామాజిక రంగాల్లో ఆయన శక్తివంతమైన ఉద్యమాన్ని సృష్టించగలిగారు. ఆ తర్వాత 'ద్రావిడర్ కజగం' అనే సంస్థను ఏర్పాటు చేసి మరింత సమర్థవంతంగా పనిచేయడం మొదలు పెట్టారు. ఆయన తన వైఖరిని "దేవుడు లేడు, మతం లేదు, గాంధీ లేడు , కాంగ్రెస్ లేదు, బ్రాహ్మణులు లేరు" అని ప్రకటించాడు. ద్రావిడర్ కజగం బ్రాహ్మణవాదం, ఇండో-ఆర్యన్ ప్రచారాన్ని వ్యతిరేకిస్తూ, ద్రావిడుల స్వయం నిర్ణయాధికార హక్కును నిలబెట్టటంతో పాటు హిందీ బోధనను తప్పనిసరి చేయాలనే నిర్ణయానికి ప్రతిస్పందనగా పెరియార్ మొదటి హిందీ వ్యతిరేక ఆందోళనలను గతంలోనే ప్రకటించారు. ఈ ఉద్యమం గతంలో ఎన్నడూ లేని విధంగా తమిళ ప్రజలను ఏకం చేసింది. హిందీ వ్యతిరేక ఆందోళనకు మహిళల మద్దతును తెలియజేసేందుకు 1938 నవంబరు 13న మహిళా నాయకురాలు నీలాంబిగై అమ్మయ్యర్ నేతృత్వంలో తమిళనాడు మహిళా సదస్సు జరిగింది. ఈ సమావేశంలోనే ఈ వి రామసామికి కేవలం తమిళనాడు మహిళలే ""పెరియార్" (గొప్ప వ్యక్తి/పెద్ద) అనే గౌరవ బిరుదు ఇవ్వడం జరిగింది. 1938లో హిందీ వ్యతిరేక కమాండ్ ఏర్పడింది. దక్షిణాది రాష్ట్రాలన్నింటినీ కలిపి ప్రత్యేక ద్రవిడనాడు దేశం ఏర్పాటు చేయాలని ఏర్పాటు కోసం డిమాండ్ చేశారు. ద్రావిడ సంస్కృతిలోకి చొరబడేందుకు ఆర్యులు ఉపయోగించిన ప్రమాదకరమైన యంత్రాంగమే హిందీ ప్రవేశమని ఆయన తమిళులను రెచ్చగొట్టి హిందీని స్వీకరించడం వల్ల తమిళులు హిందీ మాట్లాడే ఉత్తర భారతీయులకు లోబడి ఉంటారని అతను తర్కించాడు. హిందీ తమిళ ప్రజల పురోగతిని అడ్డుకోవడమే కాకుండా, వారి సంస్కృతిని పూర్తిగా నాశనం చేస్తుందని, ఇటీవలి దశాబ్దాలలో తమిళం ద్వారా విజయవంతంగా పెంపొందించబడిన అభ్యుదయ భావాలను నిర్వీర్యం చేస్తుందని రామస్వామి ప్రేరేపించాడు. ఇది గుడ్డిగా నమ్మి పార్టీలకు అతీతంగా దక్షిణాది రాజకీయ నాయకులు హిందీని వ్యతిరేకిస్తూ ఏకతాటిపైకి వచ్చారు. ఫలితంగా 1948, 1952లలో హిందీ వ్యతిరేక ఆందోళనలు పునరావృతమై ఇంకా హిందీ భాష పట్ల వారెక్కిన చెట్టు దిగలేదు.


అనేక విధానాల పట్ల, బ్రాహ్మణ వ్యవస్థ పట్ల తమిళుల్లో తన అప్రజాస్వామిక సిద్ధాంతాలు తిరుగులేని విధంగా నూరిపోసి చివరకు పెరియార్ రామస్వామి 1973 డిసెంబరు 24 న కన్నుమూశారు.

ఆయన నూరిపోసిన ద్వేషం, వ్యతిరేక వైఖరి నేటికిని తమిళ ప్రజల్లో రగిలిన ద్వేషం తగ్గకుండా డి ఎం కే నిలుపుకుంటూ వస్తోంది. శ్రీరంగం, రామేశ్వరం, అరుణచలం లాంటి ఎన్నో చారిత్రత్మాక ఆలయాలున్నా కూడా సనాతనవాదులు,హిందువులు,పండితులు, విద్వాంసులు మెండుగా వున్నా కూడా అక్కడి రాజకీయం పెరియార్ సిద్ధాంతమే రాజ్యం ఏలుతోంది. ప్రతి ఎన్నికలముందు ఈ సిద్ధాంతం తెరమీదకు తేవటంతో ఒక వర్గపు ప్రజల్లో వున్న పట్టు వలన జాతీయ పార్టీల మనుగడ కష్టం అవుతోందని చెప్పాలి. అయితే ఉదయనిది స్థాలిన్ అతని తండ్రి స్టాలిన్, అతని తాత కరుణానిదిలు కూడా ఇదే పెరియార్ బాట. లేకపోతే ప్రముఖ సినీ నటుడుగా వెలుగొందిన ఎం జి రామచంద్రన్ స్థాపించిన ఏ ఐ డి ఎం కే పార్టీ అయన అనంతరం సినినటి జయలలిత అధికారం చేబట్టి ఆమె మరణించాక కూడా తమిళనాడులో ఈ రెండు పార్టీలే అధికారాన్ని అంట కాగుతున్నాయి.

గత సంవత్సరం ఎన్నికల ముందు పెరియార్ సిద్ధాంతం మనస్సులో బలంగా నాటుకుపోయిన తమిళుల ఓటర్లను ఉద్రేకపరచి పార్లమెంట్ సీట్లు బిజెపి కి దక్కకుండా తామే మొత్తం పొందాలనే రాజకీయ ఎత్తుగడతో ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు ఉదయనిది స్థాలిన్ సనాతన ధర్మం పై విసిరిన విషపూరిత విమర్శతో తమిళ నాట బిజెపి ఇతర జాతీయ పార్టీలకు పార్లమెంట్ సీట్ దక్కలేదు కూడా. రాజకీయవేత్త, సినీ రంగం లో కూడా ప్రవేశమున్న ఉదయానిది స్టాలిన్ డిప్యూటీ ముఖ్యమంత్రి అయ్యాడు.

ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ ఇటీవల ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలో వారాహి సభలో ప్రసంగిస్తు తమిళంలో పేరెత్తకుండా గతం లో ఉదయనిది స్టాలిన్ " సనాతన ధర్మం ఒక వైరస్ లాంటిది దాన్ని నాశనం చేస్తామని " చేసిన విమర్శను పవన్ కళ్యాణ్ తమిళ్ భాషలోనే తిప్పికొట్టటం తెలిసిందే. ఇందుకే తమిళనాడులో ఒక పోలీస్ కేసును పవన్కళ్యాన్ పై పెట్టారు. దీనిపై జాతీయ స్థాయిలోనూ, జాతీయ మీడియా లోను పవన్కళ్యాణ్ కి లభిస్తున్న మద్దతుగా అనూహ్యంగా వుంది.పైగా ఏ ఐ డి ఎం కే పార్టీతో సహా తమిళనాడు లోని హిందూ, సనాతన వాదులు బహిరంగంగా ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ క్లళ్యాణ్ కి పూర్తీ గా మద్దతిస్తున్నారు.

ఇక జనసేన కార్యకర్తలు, కూటమి నేతలు కార్యకర్తలు పవన్కళ్యాణ్కిని ఎలా అరెస్ట్ చేసి తీసుకెళతారో చూస్తాము అంటూ ఆగ్రహిస్తున్నారు. అంతేకాకుండా సనాతన ధర్మాన్ని ఒక వైరస్ తో పోల్చిన ఉదయనిది మారన్ పై ఎపి లో ఊరూరా మళ్ళీ కేసుని తిరగతోడి కేసులు పెట్టాలని వారు ఉమ్మడిగా సిద్ధమవుతున్నారు. రానురాను ఇది ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ వర్సెస్ తమిళనాడు డిప్యూటీ ముఖ్య మంత్రుల మధ్య గాలివానలా మారుతోంది.సమస్య కాస్తా పెరియార్ సిద్ధాంతం,బిజెపి, ఆర్ ఏస్ ఎస్ సిద్ధాంతాల మధ్య జాతీయ సమస్యగా మారుతోంది.కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకు అన్నట్లు అత్యధిక క్రిస్టియన్ మతస్తులున్న కేరళకు గాని, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకులేని హిందీ భాష గోల, దేశ సార్వ బౌమత్వాన్ని దెబ్బతీసేలా దుర్బుద్ధి తమిళనాడుకెందుకు అనే ప్రశ్న తలెత్తుతోంది. దయానిది స్థాలిన్ చేసిన వ్యాఖ్యలకు స్పందించిన పవన్ కళ్యాణ్ స్పందన పై వివాదం కొనసాగించాలనుకుంటే తమిళనాడు ప్రభుత్వమే నష్టపోతుంది. పైగా ఈ జరగనున్న నష్టాన్ని ఇప్పటికే డి ఎం కే ని "ఐ ఎన్ డి ఐ య" కూటమినుండి వదిలించుకునే ప్రయత్నంలో వుంది. తమిళనాడులోని కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలతో పాటు హిందుత్వమే నినాదంగా పనిచేస్తున్న బిజెపి లాంటి జాతీయ పార్టీల మద్దతు డి ఎం కే కి ఏమాత్రం ఉండదు. కనుక ఇదే కొనసాగిస్తే,జాతీయ సమస్య గా మారితే శాంతి భద్రతల సమస్యగా చూపి కేంద్రం ఏచర్య తీసుకున్నా డి ఎం కే దే స్వయంకృతమే! యావత్ దేశం లౌకిక తత్వం, మత సామరస్యం, భిన్నత్వంలో ఏకత్వం తో వున్న భారత్ లో ఇంకా కాలం చెల్లిన పెరియార్ సిద్ధాంతం తో కాలక్షేపం చేస్తూ అధికారం అనుభవించాలనుకునే రోజులకు, ద్రావిడర్ కళగం వ్యవస్థాపకుడు మహిళలతోమాత్రమే గౌరవ బిరుదు పొందిన పెరియార్ పేరుతో ద్రవిడ తో మొదలయ్యే పార్టీలు చెలామణి కి అడ్డంకిగా యిప్పటికే ఏ ఐడి ఎం కే, సనాతన వాదులు,హిందువులు పవన్ కళ్యాణ్కి పూర్తి మద్దతుగా నిలబడ్డారు. దీనితో రానున్న ఎన్నికలనాటికి సెక్కులర్ దేశంలో పెక్యూలర్ సిద్ధాంతం అయిన పెరియార్ సిద్ధాంతం కాస్తా దేవభూమి కేరళలోని పశ్చిమ కనుమల్లో పుట్టి 244 కి.మి తమిళనాడు సరిహద్దు గుండా ప్రవహిస్తున్న పెరియార్ నదిలో కలిపేసే రోజులు రానున్నట్లే అని చెప్పక తప్పదు.పవన్కళ్యానికి జాతీయ స్థాయిలో లభిస్తున్న మద్దతే కాక తమిళనాడులో కూడా రోజు రోజుకు పెరుగుతున్న మద్దతుతో నష్ట నిబరణ చర్యల్లో భాగంగా అధికార డి ఎం కే ఉదయనిది స్టాలిన్ నోరు మూత వేసింది. కారణం రెండేళ్లలో రానున్న అసెంబ్లీ ఎన్నికలే అని చెప్పాలి.



చలాది పూర్ణచంద్ర రావు
సీనియర్ జర్నలిస్ట్
9491545699

# ఘనంగా శ్రీ శ్రీ దుర్గా దేవి అనుపోత్సవం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** శ్రీ శ్రీ దుర్గా దేవి అనుపోత్సవం పరవాడలో యంగ్ మెన్స్ అసోసియేషన్, బొంకుల దిబ్బ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లల . చిడీతలు, గాంధ్రియా నృత్యాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, టిడిపి నాయకులు పైల రామచంద్రరావు, బిజెపి నాయకులు గండి నమో బాబు, కుంద్రపు సోము నాయుడు, మాజీ ఉప సర్పంచ్ పాతల అప్పలనాయుడు, గండి ఈశ్వరరావు, రొంగలి అప్పలనాయుడు, కూంద్రపు చినబాబు, రెడ్డి నారాయణరావు, గండి శ్రీనివాసరావు, గండి సన్యాసిరావు, ద్వారపూడి శ్రీనివాసరావు, దుద్దుపూడి వెంకటేష్, రెడ్డి పైడునాయుడు, బండారు ఆనంద్, బొడ్డు బుజ్జి, గండి సురేష్ , తేలు రమణాజీ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా "ఆయుధ పూజ" నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అహర్నిశలు కష్టపడి విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసులు నిత్యం వాడే ఆయుధాలు, వాహనాలకు శనివారం విశాఖపట్నం, కైలాసాగిరి, ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ గారి కుమారుడు మాస్టర్ తవిష్ తో కలసి పాల్గొని దుర్గామాత ఆశీస్సులతో పూజాలు నిర్వహించారు.

దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, చెడుపై విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ రోజున ఆనవాయితీగా చేయు ఆయుధ పూజను అనకాపల్లి జిల్లా ఎస్పీ గారు వేద మంత్రాల నడుమ నిష్టతో, శాస్త్రోక్తంగా, ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా ఉపయోగించే పలు రకాల ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు చేసి, సిబ్బంది విధి నిర్వహణ లో క్షేమంగా ఉండాలని కోరుతూ అనకాపల్లి జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బంది మరియు ప్రజలకు, యావన్మందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజల భద్రత కొరకు మరియు శాంతి భద్రతల పరిరక్షణకు దృఢ సంకల్పంతో విధులు నిర్వహించాలన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో ఆయుధాలు ఒక భాగమని, ప్రతీ వ్యక్తి ఆయుధాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మనిషిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసే వాహనాలకు అంతే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే ప్రతీ ఏటా విజయదశమి సందర్భంగా ఆయుధ పూజను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది సఫలీకృతమవ్వాలని, జిల్లా పోలీసు శాఖ విజయవంతంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ ఎం.దేవ ప్రసాద్, శ్రీ వి.సత్తిరాజు, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు బాలసూర్య రావు, సతీష్, మన్మధరావు, నరసింహమూర్తి, ఎస్సైలు నాయుడు, ఆదినారాయణ ఇతర అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద భారీ కొండ చెలువ ప్రత్యక్షం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఆర్ అండ్ బి జంక్షన్ హోటల్ సమీపంలో ఆదివారం రాత్రి ఓ పాము కలకలం సృష్టించింది. ఇది గమనించిన స్థానికులు ఒక్కసారిగా బెంబేలెత్తి పారిపోయారు అయితే ఈ విషయాన్ని స్నేక్ కేచర్ పాముల కిరణ్ కు సమాచారం అందించగా పాముల కిరణ్ ఘటనా స్థలానికి చేరుకొని ఆ పామును చాకచకంగా పట్టుకున్నారు.అయితే పాము పది అడుగుల కొండచిలువుగా గుర్తించినట్లు స్నేక్ కెచార్ పేర్కొన్నారు అయితే పాములు ఎవరికి కనపడిన చంపవద్దని తమకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు అయితే ఈ ఘటనలో ఎవరికి ఏ విధమైన ప్రాణాపాయం జరగలేదని కూడా ఆయన అన్నారు. మీకు ఎవరికైనా సమీపంలో పాములు తమకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్థానికులు స్నేక్ క్యాచర్ కిరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజాధనంతో జీవీఎంసీ కార్పొరేటర్ల అధ్యయన యాత్రలను రద్దు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవిఎంసి కార్పొరేటర్లు అధ్యయన యాత్రను సిపిఎం వ్యతిరేకిస్తున్నది. ఇది అధ్యయనం పేరుతో విహారయాత్ర అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు విమర్శించారు.

జగదాంబ జంక్షన్ లో వున్న నండూరి ప్రసాద రావు భవనంలో సోమవారం 78వవార్డు కార్పొరేటర్, సిపిఎం ఫ్లోర్ లీడర్ డా.బి.గంగారావు, పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఆర్కే ఎస్ వి కుమార్ ,జిల్లా కమిటీ సభ్యులు వి కృష్ణారావు తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జగ్గు నాయుడు మాట్లాడుతూ జీవీఎంసీకి పన్నుల రూపంలో ప్రజలు చెల్లిస్తున్న ప్రజాధనంతో విహార యాత్రలకు వెళ్ళడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తోందన్నారు. ఈ టూర్ ను అన్ని పార్టీలు వ్యతిరేకించాలని కోరారు.

కోయంబత్తూర్, మైసూర్, బెంగళూర్ నగరాలను కార్పొరేటర్లు అధ్యయనం చేయటానికి అక్టోబర్ 20 నుండి 27 వరకు మహా విశాఖ నగర పాలక సంస్థ టూర్ ప్రోగ్రాం ను నిర్ణయించింది. ఇందులో అధ్యయనంకోసం కేవలం మూడు గంటలు మాత్రమే కేటాయించారు. మిగతా రోజులన్నీ విహారయాత్రలే. అందుకే ఈ యాత్రను సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తున్నది. ఈ టూర్ ను సిపిఎం ఫ్లోర్ లీడర్, 78 వ వార్డు కార్పొరేటర్ డా. బి.గంగా రావు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రకు పెట్టే ఖర్చు ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరారు. గతంలో కూడా అధ్యయనయాత్రలకు వెళ్ళి విశాఖను ఏం అభివృద్ధి చేసారని ప్రశ్నించారు. పేరుకే గ్రేటర్ విశాఖ. స్మార్ట్ సిటీ. రోడ్లన్నీ గతుకులుగా తయారయ్యాయి. వర్షాలకు రోడ్లపైనే మురుగునీరు పారుతోంది. పెద్ద ఎత్తున ఇల్లు ముంపుకు గురవుతున్నాయి. ఈ అధ్యయన యాత్ర వల్ల విశాఖ ప్రజలకు మేలు జరగక పోగా అనేక భారాలు మోపబడుతున్నాయన్నారు. పౌర సేవలు ప్రైవేటీకరించ డానికేనా ఈ యాత్రలని ప్రశ్నించారు. ఇప్పుడు చేపట్టే యాత్ర మూడు నగరాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్, మంచినీరు, మురుగునీరు వ్యవస్థల నిర్వహణా, పన్నుల వసూళ్ళు వంటి వాటిని అధ్యయనం చేయాలని టూర్ పత్రంలో సూచించి , విహారయాత్రలకు పెద్దపీట వేశారు. కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే సిపిఎం పార్టీ ఈ టూర్ ని "అధ్యయన టూర్ కాదని ఇది విహార టూర్"గా భావిస్తున్నదన్నారు.

విలువ ఆధారిత పన్నులు భారీగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఈ భారాలు తగ్గించాలి .తరచూ విశాఖపట్నంలో అల్పపీడనాలు, తుఫాన్లు సంభవిస్తున్నాయి. కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడలు లేక ప్రజల ప్రాణ ఆస్తి నష్టాలు సంభవిస్తున్నాయి .నగరంలో మురికివాడలు అత్యధికంగా ఉన్నాయి. ఈ ప్రాంతాల ప్రజలు త్రాగునీరు, రోడ్లు, కాలువలు, విద్యుత్తు వంటి కనీస అవసరాలు లేక కష్టాలు పడుతున్నారు. ఈ నిధులు ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగించాలి. జీవీఎంసీ రిఫరల్ ఆసుపత్రులలో సిబ్బందికి జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదు. వీరికి సకాలంలో జీతాలు చెల్లించి ప్రజల ఆరోగ్యాలు కాపాడవచ్చు. అంతేగాని అధ్యయన యాత్ర పేరిట నిధులు దుర్వినియోగం చేయడం బహిరంగ అవినీతే అవుతుంది. ఈ యాత్రను జీవీఎంసీ లోని ఇతర రాజకీయ పార్టీల కార్పొరేటర్లు బహిష్కరించాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నదన్నారు.

గత వైసిపి ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేసింది. టిడిపి జనసేన బిజెపి కూటమి నిధులను ప్రజల అభివృద్ధి కోసమే వినియోగిస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు వైసీపీ బాటలోనే టిడిపి కూటమి కూడా ఈ యాత్రలు అనుమతించడం సరికాదు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు వెంటనే జోక్యం చేసుకొని ఈ యాత్రను నిలువరించి విశాఖ అభివృద్ధి కోసం ఈనిధులు వినియోగించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సిపిఎం కార్పొరేటర్ డా.బి.గంగారావు మాట్లాడుతూ 8రోజులు జరిగితే టూర్‌ను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. 2022, 2023 లో కూడా ఢిల్లీ, సిమ్లా, కులుమనాలి, చండీఘర్, శ్రీనగర్, అమృతసర్, జమ్మూ కాశ్మీరు, ఆగ్రా వంటి నగరాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, మంచినీరు, పారిశుధ్యం, మురుగునీరు వంటి వాటి నిర్వహణ కొరకు అధ్యయన యాత్రలు నిర్వహించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఇప్పటికీ అధ్యయన రిపోర్ట్ లు గాని, అధ్యయనం చేసిన అంశాలపై చర్చ గాని లేదు. అప్పుడు కూడా అధ్యయనం పేర విహార యాత్రలు చేసారు. ప్రజల పన్ను ఆదాయాలను భాధ్యతాయుత మైన ప్రజాప్రతినిధులు విహార యాత్రలకు ఖర్చు చేయడం ప్రజలు హర్షించరన్నారు. ఈ యాత్రలు వల్ల పన్నులు పెరగడం, పౌర సౌకర్యాలు ప్రైవేటీకరించడం, యూజర్ చార్జీలు వడ్డించడం, నీటికి మీటర్లు బిగింపు తదితర భారాలు ప్రజల పై మోపబడతాయి. అందు వల్ల ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని ఈ టూర్ ను కౌన్సిల్ లో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు బహిష్కరించాలని, ఈ టూర్ ని ప్రజలు వ్యతికించాలని విజ్ఞప్తి చేశారు.

# జగన్ పాలనలో 30 ఏళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్ర అభివృద్ధి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను మళ్లించడం వల్ల 30 సంవత్సరాలు రాష్ట్ర అభివృద్ధి వెనక్కి వెళ్లిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అభివృద్ధి పనుల నిమిత్తం కేంద్రం మంజూరు చేసే వైద్య ఆరోగ్య శాఖకు 500 కోట్లు రూపాయలు ఇచ్చిన దానికి దేనికి ఖర్చు చేశారో యుటిలైజేషన్ సర్టిఫికెట్ కేంద్రానికి సమర్పించకపోవడంతో రెండు వేల కోట్ల రూపాయలు నష్టపోయామని, అలాగే హైవేల నిర్మాణానికి 50 వేల కోట్లు రూపాయలు మంజూరు చేస్తే, భూసేకరణ సమస్యలు, కేసులు పరిష్కారం వంటి చేయవలసి వస్తుందని దాన్ని పట్టించు కోకపోవడం వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, వెంకటరావు అన్నారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్రమంత్రి గడ్కరిని కలుసుకొని జాతీయ రహదారులకు నిలిచిపోయిన నిధులను మరల మంజూరు చేయించారని, విశాఖ రైల్వే జోన్ 52 ఎకరాల భూమి రైల్వే శాఖకు అప్పగించకపోవడంతో గత ఐదు సంవత్సరాలుగా జోన్ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని దీనికి ఆనాటి కలెక్టర్ మల్లికార్జున్ కపట నాటకం ఆడారని వెంకటరావు మండిపడ్డారు. జోన్ వచ్చినట్లయితే నిర్మాణ పనులు, ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు, ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపడేవని జగన్ రెడ్డి అసమర్థత వల్ల నష్టపోయామని, నేడుకోటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 52 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ రైల్వే శాఖకు అప్పగించడం జరిగిందని డిసెంబర్ నెలలో రైల్వే శాఖ మంత్రి శంకుస్థాపనకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వెంకటరావు అన్నారు. ఇక రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం మూలధనం ఖర్చు చేయకపోవడం వల్ల కేంద్రం ఇచ్చే నిధులు తో పాటు ఆదాయం కూడా కోల్పోయామని, ఈశాన్య రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లో జగన్ రెడ్డి అతి తక్కువ ఖర్చు చేశారని, మూలధనం ఖర్చు చేసినట్లయితే అభివృద్ధి జరిగి ఆదాయం రావడం వల్ల ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేసే అవకాశం ఉంటుందని, నిరంకుశ పాలన వల్ల రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేకపోయిందని, ఐదు సంవత్సరాలు అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో కాలం గడిపేసారని అభివృద్ధి లేదు వికేంద్రీకరణ అంతకంటే లేదు, విధ్వంసమే మిగిల్చారని జగన్ రెడ్డిని వెంకటరావు ఎద్దేవా చేశారు.

# తెలుగు విశ్వ విద్యాలయాలలో పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్, అధ్యక్షులు బల్లా నాగ భూషణం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ కన్యకాపరమేశ్వరి దేవాలయము జంక్షన్ లోగల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహము వద్ద ఉభయ రాష్ట్రాలలో గల తెలుగు విశ్వ విద్యాలయములకు ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సెప్టెంబర్ 20న తెలంగాణా రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయము పట్ల సంస్థ అధ్యక్షులు బల్లా నాగ భూషణం,తమ సంస్థ సభ్యులు, స్థానికులతో ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు..ఈ సందర్భముగా బల్లా నాగ భూషణం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 1985 సంవత్సరంలో ఉభయ రాష్ట్రాలలో హైద్రాబాద్, రాజమండ్రి ,శ్రీశైలము, కూచిపూడి ప్రాంతాలలో ఉన్న తెలుగు విశ్వ విద్యాలయములను నెలకొల్పి ఆ విశ్వ విద్యాలయములకు అమరజీవి పొట్టి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడము జరిగినది. ఆ నాటిముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు మన తెలుగు వారందరికీ ఒక ప్రత్యేక రాష్ట్రము కావాలని 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాన్ని ఆత్మార్పణ చేసుకున్న గొప్ప మహనీయుడు త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు పై గౌరవముతో ఆనాడు తెలుగు విశ్వవిద్యాలయములను స్థాపించి వాటికి శ్రీ పొట్టి శ్రీరాములు పేరును 1985 . లో పెట్టడము జరిగిందని అటువంటి తెలుగు వారిఆశాజ్యోతి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ తెలంగాణా రాష్ట్ర క్యాబినెట్ మంత్రి వర్గము తీసుకోవడము చట్ట వ్యతిరేకమైన చర్య అమానుష మైన దారుణమైన చర్య అని ఈ నిర్ణయము తీసు కోవడమును తీవ్రముగ ఖండిస్తూ సోమవారం స్థానిక అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహము వద్ద మా సంస్థ సభ్యులు, స్థానిక విద్యార్థులతోకలసి తెలుగు విశ్వ విద్యాలయాలకు ఉన్న పొట్టి శ్రీరాములు గారి పేరును కొనసాగించాలని డిమాండ్ చే స్తూ ప్లకార్డులతో నిరశన ప్రదర్షన నిర్వహించారు.

అలాగే ఈ విషయముపై మన రాష్ట్ర ప్రభుత్వము అంగీకారము లేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తీసుకున్న నిర్ణయము అత్యంత దురదృష్ట కరమైన, బాధాకరమైన విషయం అని ఈ విషయముపై మన రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయిడు తక్షణమే స్పందించి ఉభయ రాష్ట్రాలలో గల తెలుగు విశ్వ విద్యాలయములకు ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించ కుండా ఆ పేరును కొనసాగించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

కార్యక్రమములో సిద్ధార్థ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగ భూషణం, కార్యదర్శి వినకోట నీలేష్ గుప్తా, ఉపాధ్యక్షులు పట్నాల క్రిష్ణ మోహన్, సహాయకార్యదర్శి రొబ్బి మల్లే మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు, కొత్తుర్తి రామారావు, వూడా నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామ్‌కి యాజమాన్యంపై కలెక్టర్ కి ఫిర్యాదు... సిఐటియు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** రామ్ కి యాజమాన్యం విడుదల చేస్తున్న కాలుష్యంపై చర్యలు తీసుకోవాలి. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్. పరవాడ ఊర చెరువు, పెద్ద చెరువు, సన్యాసి చెరువు, మొల్లోడు గెడ్డ లో రాంకీ యాజమాన్యం అక్రమంగా ఫార్మా పరిశ్రమల నుండి విడుదలవుతున్న వ్యర్థ రసాయనిక జలాలను శుద్ధి చేయకుండా చెరువుల్లోకి విడుదల చేయడం వలన చెరువులు,భూగర్భ జలాలు నాశనం అవుతున్నాయని వెంటనే చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ దయానిధికి ఫిర్యాదు చేస్తూ.లేఖలో కోరారు. పెద్ద చెరువులో చేపలు చనిపోతున్నాయని, పశువులు జీవరాసులు నీళ్ల తాగడానికి పనికి రావడం లేదని, భరిణికం, పరవాడ, తానం, లంకెలపాలెం, తాడి, సాలాపు వాణి పాలెం, గొర్లవానిపాలెం, బొద్దపు వాని పాలెం, గ్రామాలు ఫార్మా పరిశ్రమలు విడుదల చేస్తున్న కాలుష్యంతో అల్లాడుతున్నారని కాలుష్యాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని, సమీపంలో చెరువులు కాలవల్లోకి వ్యర్థ రసానికి జలాలు విడుదల కాకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని ముత్యాలంపాలెం సముద్రం లో కూడా వ్యర్థ జలాల శుద్ధి చేయకుండా విడుదల చేయడం వలన చేపల ముత్యువాత పడుతున్నాయని ఇటీవల కాలంలో ఉప్పు టేరులో చేపలు చనిపోయాయని ఈ ఫిర్యాదు లో పేర్కొన్నారు.

## దేవీ నవరాత్రుల ముగింపు సందర్భంగా భారీ అన్న సమారాధన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక నిదానదొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి ఘనంగా ముగిసిన దసరా నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా సోమవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణాధికారి దాడి రత్నాకర్ అన్న సమారాధాన్ని ప్రారంభించారు. వీరిని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అమ్మవారి అనుపు మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శొంఠ్యాణసతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, ఉత్సవ కన్వీనర్ అములోజు శ్రీను, గోలి అప్పారావ, ఉత్సవ కమిటీ సభ్యులు శొంఠ్యాణ సంతోష్ కుమార్, గోడిసతీష్ కుమార్, ఆకోజు వాసు, ద్వారపూడి కృష్ణ, ద్వారపూడి వెంకట సంతోష్ కుమార్,భరణిక నూకేశ్వరరావు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ సాగు ఆరోగ్యదాయకం



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): రసాయన ఎరువుల వాడకాన్ని మానుకుని సేంద్రీయ సాగు ఉత్పత్తుల వాడకంతో ఆరోగ్యాలు బాగుపడతాయని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు కే జాహ్నవి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలంలో రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని పెంచి పోషిస్తున్నారన్నారు. దీనివలన ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయన్నారు. సేంద్రీయ పద్ధతిలో సాగు చేసే ఉత్పత్తులకు మార్కెట్లో మంచి గిరాకీ ఉంటుందన్నారు. మైదాన ప్రాంతాలతో పోల్చి చూస్తే మన్య ప్రాంతంలో సేంద్రీయ సాగు విధానం ఉందన్నారు. సేంద్రియ పద్ధతులలో సాగు చేసే చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యాలు బాగుపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ సేంద్రియ విధానాన్ని ప్రోత్సహించాలన్నారు. సేంద్రీయ ఉత్పత్తుల ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. గిరి రైతులు పూర్వపు విధానాలను కొనసాగించాలని ఆమె సూచించారు.

# జమ్మి చెట్టు నాటండి ఆరోగ్యంగా జీవించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జమ్మి చెట్టు నాటి పెంచండి, ఆరోగ్యంగా జీవించండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. సోమవారం ఉదయం ఎంవిపి కాలనీ లో కలిసిన విలేఖరులతో ఆయన మాట్లాడారు. గడిచిన 10 రోజులుగా విజయదశమి వేడుకల్లో భాగంగా జమ్మి చెట్టు నాటి పెంచండి, పూజించండి అని ప్రచారం చేస్తూ వెయ్యి మొక్కలు పంపిణీ చేసామన్నారు. ప్రతి ఏటా విజయదశమి సందర్భంగా నగరంలోని ప్రముఖ వ్యక్తులతో జమ్మిచెట్టు మొక్కలు నాటించడం ఒక పనిగా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ పెట్టుకుంటున్నారు. తులసి , ఉసిరి , మారేడు , వేప , మోదుగ, రావి , జమ్మి వంటి ఆయుర్వేద గుణాలు గల చెట్లని మనం దేవతా వృక్షాలుగా పూజిస్తామన్నారు.

కానీ ఆయుర్వేద మందులలో పైన పేర్కొన్న మొక్కలు అన్ని ఉపకరిస్తాయని వివరించారు.

## కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరణ చేయాలని పసుపు రిబ్బన్లు ధరించి విధులకు లెక్చరర్స్




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్ ఆంధ్ర ప్రదేశ్ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ పిలుపులో భాగంగా కాంట్రాక్టు లెక్చరర్స్ క్రమబద్ధీకరణ చేయాలని పసుపు రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. గత ప్రభుత్వం జి.నెం. 114 ప్రకారం కాంట్రాక్టు లెక్చరర్స్ అందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి కాలయాపన చేసిందని, ఈప్రభుత్వం అయిన తమను రెగ్యులర్ చేయాలని లెక్చరర్స్ కోరారు. 14వ తేదీ నుండి 19 వరకు దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేయనున్నట్లు వారు చెప్పారు.

## అల్పపీడనం ప్రభావంతో సబ్బందిని అప్రమత్తం చేసిన విద్యుత్ శాఖ ఇంజనీర్

విజయనగరం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం తో భారీ వర్షాల సూచన నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్, విజయనగరం జిల్లా ఎమ్.లక్ష్మణ రావు

ఎటువంటి విపత్కర పరిస్థితులనైన ఎదుర్కొనేందుకు అధికారులు మరియు సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. గౌరవ విజయనగరం జిల్లా కలెక్టర్ వారు మరియు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, గౌరవ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకుగాను జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం, విజయనగరం నందు 9490610102 నెంబర్ తో 24 గంటలపాటు 3 షిఫ్టులలో పనిచేసే విధంగా కంట్రోల్ రూం ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

వర్షాల కారణంగా 'తెగిపడిన విద్యుత్ వైర్లను గాని, తడిసిన విద్యుత్ స్తంభాలను గాని, విద్యుత్ వైర్ల పై తెగిపడిన చెట్ల కొమ్మలను గాని ప్రజలు నేరుగా తాక వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. వీలైనంత వరకు రబ్బరు చెప్పులను ధరించడం శ్రేయస్కరం. వ్యక్తిగత భద్రత ముఖ్యమని, అన్నింటి కన్నా ప్రాణం మరింత ముఖ్యమైనదని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్, ఎమ్.లక్ష్మణ రావు తెలియజేశారు.

వర్షములు కారణముగా ఏదైనా విద్యుత్ అంతరాయము లేదా సమస్య తలెత్తినచో దగ్గరలో గల విద్యుత్ సెక్షన్ ఆఫీసునకు గాని, టోల్ ఫ్రీ నంబరు 1912 కు గాని కంట్రోల్ రూమ్, సర్కిల్ ఆఫీస్, విజయనగరం నెంబర్- 9490610102 (%ూవీజ, ఛ్గవీ%), నకు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకొన్న యెడల సమస్య వెంటనే పరిష్కరించబడునన్నారు.

# కార్పొరేటర్ పివి సురేష్ పై కక్షసాధింపు రౌడీషీట్ ను ఎత్తివేయాలి : పోలీసు కమిషనర్ కు వైసిపి కార్పొరేటర్ల వినతి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో విశేష సేవాకార్యక్రమాల నిర్వహణ ద్వారా ప్రజల మన్ననలు పొంది కౌన్సిల్ వేదికగా ఎల్లప్పుడూ ప్రజాపక్షంగా వ్యవహరించే కార్పొరేటర్ డాక్టర్ పివి సురేష్ పై రాజకీయ కక్షలతో ఇబ్బందులకు గురిచేయాలనే దురుద్దేశంతో నమోదు చేసిన అక్రమ రౌడీషీట్ ను వెంటనే తొలగించాలని విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు కోరారు. ఈ మేరకు సోమవారం నగర పోలీసు కమీషనర్ కార్యాలయంలో కమీషనర్ శంకబ్రత బాగ్చీని డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ సారథ్యంలో కలిసి నగర్ మేయర్ హరివెంటక కుమారి తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవకు పరితపిస్తూ అధికారపక్షంలో ఉన్నా కూడా ఎల్లపుడూ ప్రజాపక్షాన నిలిచే సేవకుడిగా, కౌన్సిల్ లో ప్రజాధనాన్ని గౌరవ వేతనంగా కూడా తీసుకోకుండా పనిచేస్తున్న నిస్వార్థ నాయకుడిగా పశ్చిమ నియోజకవర్గంతో పాటుగా విశాఖ నగర వ్యాప్తిగా విశేష కీర్తిని తన సొంతం చేసుకున్న డాక్టర్ పివి సురేష్ పై కూటమి నేత కక్షసాధింపుకు ఫలితంగా చట్టంలోని లొసుగులను అడ్డుపెట్టుకొని అక్రమంగా రౌడీషీట్ నమోదు చేయడం దారుణమని అన్నారు. యువకులు రాజకీయాలలోకి రావాలంటూ ఊకదంపుడు ప్రసంగాల నడుమ తమ వారసులను ప్రజలకు పరిచయం చేసే నాయకులు నిస్వార్థంగా ప్రజలకు సేవచేస్తూ పార్టీలకు అతీతంగా అందరు నాయకులచేత శభాష్ అనిపించుకుంటున్న సురేష్ ను అనగదొక్కాలని ప్రయత్నం చేయటం అన్యాయం అని అన్నారు. అధికార దుర్వినియోగం చేస్తూ సాక్షాతూ ఒక స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఉన్న ఒక సిఐ కూటమి నాయకుడిపై ఉన్న స్వామిభక్తిని ప్రదర్శిస్తూ ఒక్కకేసు ఉన్నా రౌడీషీట్ తెరుస్తామని నిస్సిగ్గుగా చెప్పటం కూటమి ప్రభుత్వంలో అధికారుల పనితీరుకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ ఆస్థిని కాపాడటమే లక్ష్యంగా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించిన కార్పొరేటర్ పివి సురేష్ పై రాజకీయ కుట్రతో అక్రమ కేసులు బనాయించి వాటి ఆధారంగా రౌడీషీట్ ను నమోదు చేసి వేధించటం సమాజానికి తప్పుడు సంకేతాలను ఇవ్వడంతో పాటుగా నిస్వార్థ సేవాతత్పరతకు గొడ్డలిపెట్టుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో లేని పొలిటికల్ రౌడీ షీట్ల సంస్కృతిని పెంచిపోషించే విధానాన్ని కూటమి నేత విడనాడాలని హితవు పలికారు. డాక్టర్ పివి సురేష్ పై నమోదు చేసిన అన్ని కేసులు రాజకీయ కక్షపూరిత నేపథ్యంలోనే నమోదు చేశారని, ఆయనపై రౌడీషీట్ ను ఎత్తివేయాలని సాక్షాత్తు నగర మేయర్ ఇచ్చిన వినతిపత్రాన్ని కమీషనర్ కు అందించగా ఈ విషయంపై తనకు సమాచారం లేదని ఇది స్థానిక ఎసిపి లేదా సిఐల స్థాయిలో అంశమే అని తాను కూడా ఒకసారి ఈ అంశాన్ని పరిశీలిస్తానని పోలీసు కమీషనర్ హామీ ఇచ్చినట్లు వారంతా తెలిపారు. కమీషనర్ ను కలిసినవారిలో జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, కార్పొరేటర్లు కెవిఆర్ స్వాతి, మొల్లి లక్ష్మి, కె అనిల్ కుమార్ రాజు, నక్కిళ్ళ లక్ష్మి, అక్కరమాని పద్మ, కొణతాల సుధ, గులిగిందల లావణ్య, గుడివాడ అనూష, ఎ రోహిణి, ముర్రు వాణి, ఉరుకూటి రామచంద్రరావు, చెన్నా జానకీరామ్, తిప్పల వంశీరెడ్డి, మహమ్మద్ ఇమ్రాన్, బల్లా లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు, రెయ్యి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## టైర్ 3 మరియు అంతకు మించిన మార్కెట్‌లో రీచ్‌ను విస్తరించడానికి మీషోతో మామార్త్ భాగస్వాములుబీ తదుపరి 12 నెలల్లో ప్లాట్‌ఫారమ్‌పై 100 కోట్ల ఎఆర్ఆర్‌ని లక్ష్యంగా చేసుకుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్‌లలో ఒకటైన మామార్త్ మీషోతో భాగస్వామ్యం కలిగి ఉంది. ఈ సహకారం అధిక-నాణ్యత గల వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను లోతైన చొచ్చుకుపోయే ప్రాంతాలకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మరియు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో వృద్ధిని పెంచడానికి సెట్ చేయబడింది.

టైర్ 3 మరియు అంతకు మించిన మార్కెట్‌లు ఇ-కామర్స్‌కు కీలకమైన డ్రైవర్‌లుగా ఉద్భవించినందున, మీషో యొక్క విస్తారమైన నెట్‌వర్క్ ద్వారా, ముఖ్యంగా చిన్న పట్టణాలు మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలలో ప్రీమియం, సహజమైన మరియు టాక్సిన్-రహిత వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను ఉపయోగించాలని Mamaearth లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఉపయోగించని మార్కెట్‌లను అన్వేషించడానికి మరియు ప్రాంతీయ ప్రాంతాల నుండి ఆదాయ వృద్ధిని పెంచడానికి Mamaearth యొక్క వ్యూహానికి అనుగుణంగా ఉంటుంది మరియు అందం మరియు వ్యక్తిగత సంరక్షణ విభాగంలో విశ్వసనీయ నాయకుడిగా Mamaearth స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుంది. మీషో విక్రయ కాలంలో బ్రాండ్ ఐదు రెట్లు వృద్ధిని సాధించింది. Mamaearth ఇప్పుడు మీషోలో రాబోయే 12 నెలల్లో 100 కోట్ల ఎఆర్ఆర్‌ని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

మీషో యొక్క విస్తృతమైన రీచ్ ద్వారా, Mamaearth భారతదేశం అంతటా లోతైన మార్కెట్‌లలోకి ప్రవేశించగలిగింది. బెల్గాం (కర్ణాటక), కాశీపూర్ (ఉత్తరాఖండ్), బొకారో (జార్ఖండ్), శివకాశి (తమిళనాడు) మరియు ఖుషీనగర్ (ఉత్తరప్రదేశ్) వంటి ప్రాంతాలలో వినియోగదారులను చేరుకుంది. ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ బ్రాండ్‌లను పెద్ద మరియు విభిన్నమైన కస్టమర్ బేస్‌తో కనెక్ట్ చేయగల సామర్థ్యం Mamaearth విజయంలో కీలక పాత్ర పోషించింది, వారి విశ్వసనీయ చర్మ సంరక్షణ ఉత్పత్తులను అత్యంత మారుమూల ప్రాంతాలకు కూడా తీసుకువస్తోంది.

# సరిహద్దులను దున్నేసి.. కయ్యానికి కాలుదువ్విన యమ 'కిమ్'కరుడు



దేశంలో వరదలు వచ్చినందుకు అధికారులను ఉరి తీసినా అతడే.. పొరుగు దేశంపైకి చెత్త బెలూన్లను వదిలి చిరాకు పెట్టినా అతడే.. అణు పరీక్షకు దిగినా అతడే.. కొవిడ్ రాకుండా సరిహద్దులను మూసేసినా అతడే.. ఇప్పుడు అతడు ఏకంగా సరిహద్దులను దున్నేస్తున్నాడు.. కయ్యానికి కాలు దువ్వుతున్నాడు. ఓవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం.. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం.. ఇంకోవైపు ఇక్కడ యుద్ధం ప్రారంభ సూచన.. ఏం జరగబోతోందో?

కొరియా ద్వీపంలో కొరివి

కొన్ని దశాబ్దాల కిందట దాకా ఒకటిగానే ఉన్న కొరియా ద్వీప కల్పం ఇప్పుడు ఉత్తర, దక్షిణ కొరియాలుగా విడిపోయింది. దక్షిణ కొరియా ప్రజాస్వామ్య పాలనలో అద్భుతంగా డెవలప్ అయితే.. ఉత్తర కొరియా లెఫ్ట్ ఐడియాలజీ నియంతలు కిమ్ ల చేతుల్లోకి వెళ్లింది. అప్పటినుంచి రెండు దేశాల మధ్య కయ్యం నడుస్తోంది. వీటిని విభజించేందుకు నిస్సైనిక (సైన్యం ఉండని) ప్రాంతం ఉంది. అయితే, తరచూ కయ్యానికి కాలు దువ్వడం ఉత్తర కొరియా నియంత కిమ్ కు అలవాటే. గతంలో ఇలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడిన వేళ అమెరికా రంగంలోకి దిగింది.

**ఇప్పుడు ఏం చేసిందంటే..?**

దక్షిణ కొరియాతో కనెక్ట్ అయ్యే రోడ్లు, రైల్వే మార్గాలను ధ్వంసం చేసేందుకు ఉత్తర కొరియా ప్రయత్నిస్తోంది. రవాణా మార్గాలను నాశనం చేస్తామని ఇప్పటికే ఆ దేశం హెచ్చరించింది. ఒకవేళ యుద్ధం జరిగితే.. దక్షిణ కొరియా దళాలు తమ దేశంలోకి రాకుండా ఉత్తర కొరియా ఈ పనిచేస్తోంది. ఇప్పటికే దక్షిణ కొరియా తమపైకి డ్రోన్లు పంపిస్తోందని కిమ్ మండిపడుతున్నారు. అందుకే కయ్యానికి సిద్ధమవుతున్నారు. భారీ కేమోఫ్లాజ్ లతో ఉత్తర కొరియా సైన్యం రోడ్ల ధ్వంసానికి దిగుతోంది.

**డ్రోన్లు వచ్చినా సహించం..**

దక్షిణ కొరియా డ్రోన్లు తమ గగనతలంలోకి వచ్చినా.. కరపత్రాలు జారవిడిచినా.. తాము దాడికి దిగుతామని ఉత్తరకొరియా హెచ్చరిస్తోంది. శతఘ్ని దళం సహా ఇతర కీలక యూనిట్లను సరిహద్దుల్లోకి పంపింది. ఉత్తర కొరియాలో బాగా బలమైన నాయకురాలైన నియంత కిమ్ చెల్లెలు కూడా హెచ్చరికలు చేసింది. ఇంత జరుగుతున్నా దక్షిణ కొరియా మాత్రం నోరు మెదపడం లేదు.

**అవి చెత్త బెలూన్లు కాదు.. జీపీఎస్ బెలూన్లు**

ఇప్పటివరకు టెక్నాలజీకి ఉత్తర కొరియా చాలా దూరం అని అందరూ అనుకున్నారు. దక్షిణ కొరియాపైకి చెత్త బెలూన్లు పంపితే ఇదేం చెత్త పని అని విమర్శించారు. కానీ, ఆ బెలూన్ల వెనక పెద్ద ప్రణాళికే ఉందట. ఆ బెలూన్లకు జీపీఎస్ పరికరాలను అమర్చినట్లు దక్షిణ కొరియా దళాలు గుర్తించాయి. ఈ ఏడాదిలోనే 4.44 లక్షల డాలర్ల ఖర్చుతో 6 వేల బెలూన్లను ఉత్తర కొరియా వదిలింది. ఇవన్నీ దక్షిణ కొరియా విమానాలకు ఇబ్బందులు తెచ్చాయి. సియోల్ విమానాశ్రయాల్లోని రన్ వేలను మూసేయాల్సి వచ్చింది. అయితే, దక్షిణ కొరియా కూడా ఏమీ తక్కువ తినలేదు. డ్రోన్లలో కరపత్రాలు ఉంచి ఉత్తర కొరియా రాజధాని ప్యాంగ్ యాంగ్ లో విడుస్తోంది. అందుకే కిమ్ కు అంత మంట. చివరకు సరిహద్దులను తవ్వేసి.. డ్రోన్లు కనిపించినా కాల్చేస్తాం అని హెచ్చరిస్తున్నది ఇందుకే.

# వైసీపీ నేత అంబటి మురళీకృష్ణపై టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల తీవ్ర స్థాయి ఆరోపణలు

వైసీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణపై టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తీవ్ర స్థాయి ఆరోపణలు చేశారు. ఏలూరు జూట్ మిల్లు డైరెక్టర్ గా ఆయనను తీసుకున్న తర్వాత కబ్జా చేశారని ఆరోపించారు. పొన్నూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ..అధికారాన్ని అడ్డం పెట్టుకుని గత ప్రభుత్వ కాలంలో ఆయన అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు.

గ్రీన్ గ్రేస్ అపార్ట్ మెంట్స్ నిర్మాణానికి గుంటూరు కార్పొరేషన్ అదికారుల నుండి జి ప్లస్ 5 అని అనుమతులు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా 15 అంతస్తులు నిర్మించారని అన్నారు. ఆ భవన నిర్మాణానికి రైల్వే శాఖ అధికారుల నుండి ఇప్పటి వరకూ ఎలాంటి అనుమతులూ లేవని తెలిపారు.

30 సంవత్సరాల క్రితం సంగం డెయిరీలో ఏదో జరిగిందని తనపై కేసు నమోదు చేసి జైలుకు పంపారన్నారు. అయినా దీటుగా ఎదుర్కొన్నానని తెలిపారు. అక్రమ కేసులు పెట్టినప్పటికీ రాజకీయంగా కక్ష సాధించాల్సిన అవసరం తనకు లేదని నరేంద్ర పేర్కొన్నారు.




జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పలువురు తమ సమస్యలు తెలిపారు. మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అర్జీలు స్వీకరించారు. అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)

# ఎస్సీ ఎస్టీ విద్యార్థుల డీఎస్సీ శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో డీఎస్సీ శిక్షణ ఇచ్చుటకు శిక్షణ సంస్థల నమోదుకు సంచాలకులు, సాంఘీక సంక్షేమ శాఖ. ఆంధ్ర ప్రదేశ్, అమరావతి వారు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇంచార్జి జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికారికత అధికారి కె.రాజేశ్వరి తెలిపారు. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 5050 ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో డీఎస్సీ శిక్షణ ఇచ్చుటకు నిర్ణయించడం జరిగిందని, ఈ శిక్షణ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేయబడిన శిక్షణ సంస్థల యందు మరియు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్స్ నందు నిర్వహించబడుతుందన్నారు. ఎంపానల్మెంటు కోసం దరఖాస్తు చేసుకునే శిక్షణ సంస్థలు కనీసం గత రెండు డిఎస్సి రిక్రూట్మెంట్ లకు కోచింగ్ ఇచ్చి ఉండాలని, గత డిఎస్సి రిక్రూట్మెంట్ లో కనీసం వంద మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలను పొంది ఉండాలలని మరియు మూడు సంవత్సరముల సరాసరి టర్నోవర్ నలబై లక్షల రూపాయలు ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న శిక్షణ సంస్థలు ఇతర వివరాల కోసం డాక్యుమెంట్ ను AP E-procurement నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చునని, ఈ నెల 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సంచాలకులు, సాంఘీక సంక్షేమ శాఖ. ఆంధ్ర ప్రదేశ్, అమరావతి వారు తెలియజేసినట్లు తెలిపారు.

## "ఫోరం ఫర్ ఆర్టిఐ" విశాఖ జిల్లా అధ్యక్షునిగా వడ్డాది ఉదయకుమార్!



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు వీలుగా ఏర్పడిన "ఫోరం ఫర్ ఆర్టిఐ" విశాఖ జిల్లా అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్,పెందుర్తికి చెందిన వడ్డాది ఉదయకుమార్ ను నియమించారు.ఈ మేరకు మంగళగిరిలో జరిగిన ఆర్టిఐ దినోత్సవ సందర్భంగా "ఫోరం ఫర్ ఆర్టిఐ" జాతీయ అధ్యక్షులు ప్రతిపాటి చంద్రమోహన్ ఉదయకుమార్ నియామకాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా ఉదయకుమార్ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో ప్రజలకు విద్యార్థులకు ఉద్యోగులకు సమాచార హక్కు చట్టం గురించి పూర్తి అవగాహన కలిగించేందుకు త్వరలో సదస్సులుఏర్పాటుచేస్తామనితెలియజేశారు.విశాఖ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ఉదయకుమార్ ను ఆర్టిఐ కమిషనర్ రెహానా బేగం అభినందించారు.తనను ఈ పదవిలో నియమించిన జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ కు ఉదయకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందజేసే అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. అర్జీల వివరాలను జిల్లా కలెక్టరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వినతులను క్రింది స్థాయి అధికారులకు అప్పగించకుండా స్వయంగా పరిశీలించాలని, సమస్యలపై స్వయంగా అవగాహన కలిగిఉండాలన్నారు. అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలన్నారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, ఎస్డిసి రమామణి, సుబ్బలక్ష్మి, హౌసింగు పిడి శ్రీనివాస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఈ రోజు ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై 148 అర్జీలు అందజేసారు. రెవిన్యూశాఖకు సంబంధించి 76, జిల్లా పంచాయతీ శాఖకు 9, ఇతర శాఖలకు 63 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్. జహీర్ అహ్మద్ పుట్టినరోజు సందర్భంగా జీవీఎంసీ కార్మికులకు చీరల పంపిణీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సి.ఎం.ఎ. జహీర్ అహ్మద్ గారి 75వ పుట్టినరోజు వేడుకలను శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ ను కట్ చేయించి, డాక్టర్ గారిని సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం జీవీఎంసీ పారిశుద్ధ కార్మికులకు డాక్టర్ చీరలను పంపిణీ చేసి అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, మా కుటుంబ సభ్యుల పుట్టినరోజు వేడుకలను సంస్థలోనే నిర్వహిస్తున్నామని, ఆశ్రమ వాసుల మధ్య, ఆశ్రమంలో పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు, అలాగే నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడు సంస్థకు ఉంటాయని, ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గారి బ్రదర్స్ సి.ఎం.ఎ. ఒరేయ్ అన్నయ్య వేసుకోవచ్చు రహీద్ అహ్మద్, సి.ఎం.ఎ. జలీల్ అహ్మద్, ఎండి సాహుల్ మసూద్ ఖాన్ ఉమ్మడి రాష్ట్రాల రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సూద్ అహ్మద్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. ముస్తాఫ్ అహ్మద్, సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు మరియు ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఐఎన్ఎల్‌లో "టిడిఎస్ ఔట్రీచ్ ప్రోగ్రామ్"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యొక్క కార్పొరేట్ సంస్థ అయిన ఆర్ఐఎన్ఎల్‌లో ఆదాయపు పన్ను శాఖ జాయింట్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్, టిడిఎస్ సర్కిల్, విశాఖపట్నం ఆధ్వర్యంలో "టిడిఎస్ ఔట్రీచ్ ప్రోగ్రామ్" నిర్వహించింది.

ఈ కార్యక్రమానికి కె ప్రసాద్, ఐఆర్ఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్, టిడిఎస్ సర్కిల్, విశాఖపట్నం అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు ఇజ్జాడ మధుసూధనరావు, ఐఆర్ఎస్, డిప్యూటీ ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్, విశాఖపట్నంలోని టీడీఎస్ సర్కిల్, విశాఖ ఉక్కు కర్మాగారం , ఆదాయపు పన్ను శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆర్ఐఎన్ఎల్ సీనియర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ కె ప్రసాద్, ఐఆర్ఎస్, ఆదాయపు పన్ను జాయింట్ కమిషనర్, టిడిఎస్ సర్కిల్, విశాఖపట్నం, ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియ నుండి టిడిఎస్‌కి సంబంధించిన విషయాలు, ముందుగా పూరించిన రిటర్న్‌లలో ప్రతిబింబించే ఆర్థిక సమాచారం, వార్షిక సమాచార వ్యవస్థ ద్వారా డేటా సేకరణ, అప్పీళ్ల దాఖలు మొదలైనవన్నీ, ఏ ఆదాయపు పన్ను కార్యాలయాన్ని సందర్శించకుండానే పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం వంటి ఆదాయపు పన్ను శాఖలో ఇటీవల జరుగుతున్న గణనీయమైన పరిణామాలను వివరించారు. మాట్లాడుతూ ఆర్ఐఎన్ఎల్ బలమైన పునాదిని కలిగి ఉందని మరియు దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని కె ప్రసాద్, ఐఆర్ఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్, టిడిఎస్ సర్కిల్, విశాఖపట్నం ఈ సందర్భంగా పేర్కొన్నారు.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం యొక్క కార్పొరేట్ సంస్థ అయిన ఆర్ఐఎన్ఎల్ యొక్క అధికారులు/ఉద్యోగులకు టిడిఎస్ నిబంధనలు గురించి అవగాహన కల్పించడానికి, ఐటి మినహాయింపు/మినహాయింపుల యొక్క నిజమైన క్లెయిమ్ మరియు వారి సిబ్బందికి సలహాలను జారీ చేయడానికి, పన్ను చెల్లింపుదారుల సేవలు, ఆదాయపు పన్ను శాఖలో ఇటీవలి పరిణామాలు, శాఖ చేపట్టిన ఫ్లాగ్‌షిప్ పథకాలు మొదలైన విషయాలపై అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.

అనంతరం ఆదాయపన్ను శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆదాయపు పన్నుకు సంబంధించిన అంశాల్లో లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు.

## దసరా మహోత్సవాలలో పోల్గొన్న వంశీకృష్ణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 36 వార్డ్ పరిధిలో మండావారి వీధి లో దసరా మహోత్సవాల సందర్భంగా శ్రీశ్రీశ్రీ దుర్గ మాంబా అమ్మవారి సహిత సుబ్రమణ్య స్వామి ఆలయం లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని ,భక్తులకు అన్నప్రసాదాన్ని కాసేపు వడ్డించారు. అమ్మవారి దయతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు

కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

రామటాకీస్ జంక్షన్, తులసి పేటలో దుర్గా మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారిని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ గారిని స్థానిక ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బుజ్జి, టీడీపీ, బీజేపీ, జన సేన నాయకులు పాల్గొన్నారు.

27 వార్డ్ పరిధిలో గల దొండపర్తి లో చుక్కా వారి వీధి లో మెగా బాలమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన దసరా ఉత్సవాలలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ ఎమ్మెల్యే గారిని సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బుజ్జి గారు, టీడీపీ వార్డ్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి గారు,కూటమి శ్రేణులు శివ ,సతీష్ బిజెపి, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



## ఆనందగజపతి ఆడిటోరియంలో సాంస్కృతిక నీరాజనం

### రెండో రోజూ వీనుల విందునిచ్చిన నృత్యాలు



**విజయనగరం:** విజయనగరం ఉత్సవాలలో పట్టణంలోని ఆనంద గజపతి ఆడిటోరియంలో రెండో రోజు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. వరలక్ష్మి త్యాగరాజ సంగీత నృత్య కళానికేతన్ , వాగ్దేవి బృందం, గీతిక, టి సత్యనారాయణ, పి సూర్య కుమారి , ఎస్.సత్యనారాయణ శర్మ, సౌమ్య, శ్రీ భగవతి నృత్య కళామందిర్, ఆరాధ్య తేజేస్వి, వర్ణ డాన్స్ అకాడమీ లు ప్రదర్శించిన కూచిపూడి, భరత నాట్య విన్యాసాలు వీనుల విందుగా నిలిచాయి. కె.రంజని, జి.రాధిక, కె.పద్మప్రియ, బాలభవన్, ఆముక్త మాల్యద, ఎం.సత్య సాయి రోజా, సత్యలత, రామచంద్ర శేఖర్, మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాల వారు శాస్త్రీయ సంగీతాలను, భక్తి సంగీతాలను రమ్యంగా ఆలపించారు. వంశీకృష్ణ బృందం వీణ, ఎం.కామేశ్వరరావు ఫ్లూట్ వాయిద్యాలతో అలరించారు. ఘంటసాల స్మారక పీఠం వారు ఘంటసాల పాటలను ఆలపించారు.

సోమవారం ప్రదర్శించిన కళాకారులకు వేదిక ఇంచార్జ్ లు ఆర్.డబ్ల్యూ. ఎస్ ఎస్.ఈ ఉమా శంకర్ , డివిజనల్ పి.ఆర్.ఓ ఎస్.జానకమ్మ , సంగీత కళాశాల ప్రిన్సియల్ శాస్త్రీ, డిప్యూటీ కలెక్టర్ సుధా రాణి తదితరులు మెమెంటో లను, సర్టిఫికేట్ లను అందజేసి శాలువలతో సత్కరించారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " లో 65 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 65 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జివిఎంసి అదనపు కమీషనరు డి.వి.రమణ మూర్తి తో కలిసి ఆమె నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 65 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 08, 3వ జోన్ కు 10, 4వ జోన్ కు 08, 5వ జోన్ కు 09, 6వ జోనుకు 09, 7వ జోన్ కు 01, 8వ జోన్ కు 06, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ & అకౌంట్సు విభాగమునకు 01, రెవెన్యూ విభాగమునకు 06, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 35, ఇంజనీరింగు విభాగమునకు 11, ఉద్యాన వనం విభాగమునకు 03, యు.సి.డి విభాగానికి 01 కలిపి మొత్తంగా 65 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ శివప్రసాద రాజు, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరావు, శాంసన్ రాజు, రామమోహనరావు, కె.వి.ఎన్.రవి, సిటీ ప్లానరు మీనా కుమారి, డిపిఓ లు చంద్రిక, కె.కనక మహాలక్ష్మి, యుసిడి పి.ఓ డి.లక్ష్మి, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఒ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం,

## విజయనగరం.

**శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవములలో ముఖ్యమైన పర్వదినములు**

| | | | |
|---|---|---|---|
| తే. | 14-10-2024 | ది. | తొలేళ్ల ఉత్సవము |
| తే. | 15-10-2024 | ది. | సిరిమాను ఉత్సవము |
| తే. | 22-10-2024 | ది. | తెప్పోత్సవము |
| తే. | 29-10-2024 | ది. | ఉయ్యాల కంబాల ఉత్సవము |
| తే. | 30-10-2024 | ది. | చండీ హోమం, పూర్ణాహుతి<br>దీక్ష విరమణ (వనం గుడి వద్ద) |



**శ్రీ పైడితల్లి అమ్మవారి నిత్య అన్నదాన పథకం**

| | |
|---|---|
| 1. రూ. 5,116/-లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒకరోజున | 25 మందికి అన్నదానం |
| 2. రూ. 2,116/-లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒకరోజున | 10 మందికి అన్నదానం |
| 3. రూ. 1,116/- సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒకరోజున | 5 మందికి అన్నదానం |
| 4. రూ. 200/-లు చెల్లించినవారములో ఒకరోజు | 4 మందికి అన్నదానం |
| 5. రూ. 100/-లు చెల్లించినవారములో ఒకరోజు | 2 మందికి అన్నదానం |

విరాళములు స్వయముగా గానీ, మనియార్డరు బ్యాంకు డి.డి. ద్వారా శ్రీ కార్యనిర్వహణాధికారి, శ్రీ పైడిపల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం వారి పేరున గాని, ఆన్లైన్ (కేనరా బ్యాంకు అకౌంట్ నెం. 35812200022986 IFSC CODE CNRB 0013581) ద్వారా కానీ చెల్లించి రశీదు పొందవచ్చును.

గమనిక: - రూ.5,116/-లు లేదా అంత కంటే ఎక్కువ విరాళము చెల్లించినవారికి 10 సంవత్సరముల వరకు మాత్రమే అన్నదానం ఇంటిమేషన్లు పంపబడును.

గమనిక:- ఆన్‌లైన్ ద్వారా పై పూజలు చేయించుకొనుటకు గాను భక్తులు aptemples.ap.gov.in అను వెబ్ సైట్ ద్వారా గానీ లేదా HDFC A/c No. 50100431529656 IFSC Code: HDFC0000744కు పై రుసుములను చెల్లించి శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరడమైనది.

ఈ-హుండీ చెల్లింపు కొరకు:- ap temples.ap.gov.in అను వెబ్సైట్ ద్వారా గానీ లేదా Union Bank A/c No. 060910100027235 IFSC Code: UBIN0806099కు చెల్లించవలసినదిగా కోరడమైనది.

ఈ-డొనేషన్ చెల్లింపు కొరకు:- aptemples.ap.gov.in అను వెబ్సైట్ ద్వారా గానీ లేదా HDFC A/c No.50100431529656 IFSC Code: HDFC0000744కు చెల్లించవలసినదిగా కోరడమైనది.

**గౌ.శ్రీ పి.అశోక్ గజపతిరాజు గారు,**
**అనువంశిక ధర్మకర్త మరియు చైర్మన్**

**సహాయ కమిషనరు మరియు**
**కార్యనిర్వహణాధికారి.**


## ఘనంగా ప్రారంభమైన పల్లె పండగ వారోత్సవాలు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని బలపం పంచాయతీ సర్పంచ్ కొర్రా రమేష్ నాయుడు అన్నారు. మండలంలోని మారుమూల పంచాయతీ అయిన బలపం పంచాయతీ పరిధిలోని కోరుకొండ గ్రామంలో సోమవారం పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందామని పంచాయతీ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లకే శివప్రసాద్, ఎంజి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ,సీ ఓ మధు సుధన్. టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ కొంటా కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది చిరంజీవి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీను, మహిళ పోలీస్ రవణమ్మ, గ్రామ పెద్దలు చిట్టి బాబు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.